APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | గురువారం | 29 జనవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 143 | పేజీలు : 12 | వెల : 5/-



## బోధనలో నాణ్యత పెరగాలి

2లో



## మేడారం జాతరలో 108 బైక్ అంబులెన్స్‌లు

2లో





## అసలు జాతర ఆరంభం

- సారలమ్మ రాకతో పులకించిన మేడారం
- ఎదురుకోళ్లతో స్వాగతం పలికిన భక్తజనం
- భారీ భద్రత నడుమ వడ్డేలను తరలించిన పోలీసులు
- భక్తుల ఉత్కంఠ మధ్య గద్దెపై కొలువుదీరిన సారలమ్మ
- నేడు సమ్మక్క రాక కోసం భక్తులు ఎదురుచూపు

మేడారంలో అసలు జాతర మొదలైంది. బుధవారం సారలమ్మ రాకతో తెలంగాణ కుంభమేళలో తొలిఘట్టం ఆవిష్కృతమైంది. కన్నెపల్లి కల్పవల్లి సారలమ్మను అశేష భక్తుల నీరాజనం మధ్య భారీ భద్రత నడుమ జంపన్న వాగు దాటించి.. మేడారంలోని గద్దెపైకి చేర్చారు. నేడు సమ్మక్క రాకతో జాతర పతాక స్థాయికి చేరుతుంది.

2లో

# సమా'ధానం చెప్పండి'!

- ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు
- పార్టీ పిరాయింపు ఆరోపణలపై విచారణ చేపట్టనున్న స్పీకర్
- 30న తన ఆఫీసులో హాజరు కావాలని సభాపతి ఆదేశం
- పిటీషనర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి సైతం నోటీసులు
- తాను బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదన్న దానం నాగేందర్
- స్పీకర్ ఎదుట దానం ఇదే చెబుతారా? నాలుక తిప్పేస్తారా?





**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీం కోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12 గంటలకు

మిగతా 2వ పేజీలో...

# సభ స్టార్ట్!

## ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సెషన్

- తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ఆరంభం
- భారత ఆర్థిక పురోగతిపై ఉభయసభలను ఉద్దేశించి వివరణాత్మకమైన సందేశం
- వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిపై రాష్ట్రపతి ప్రశంసలు
- కేంద్ర పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను తన ప్రసంగంలో ప్రస్తావించిన రాష్ట్రపతి
- రేపటి నుంచి నిరవధికంగా కొనసాగనున్న పార్లమెంట్ ఉభయసభలు
- ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిశాఖ మంత్రి నిర్మలసీతారామన్
- ఇప్పటికే వివిధ రాష్ట్రాల అవసరాలపై అధ్యయనం
- తుదిమెరుగులు దిద్దడంలో నిర్మలమ్మ నిమగ్నం

2లో







# 'మహా' విషాదం



- మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అకాల మరణం
- విమాన ప్రమాదంలో 'మహా'నేత సజీవ దహనం
- సహాయకులు, పైలెట్లు నలుగురు దుర్మరణం
- సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్
- బారామతిలో దిగుతుండగా రాయిని ఢీకొట్టిన ఫ్లైట్
- విమానం రెండు ముక్కలు.. చెలరేగిన మంటలు..
- డిప్యూటీ సీఎం అజిత్ సహా ఐదుగురు అగ్నికి ఆహుతి
- మహారాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న తీరని విషాదం

2లో

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసులు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క

2లో



## పేదల నోరు కొడుతున్న మోడీ

- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ విమర్శలు
- ఉపాధి హామీ పేరు మార్పునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన
- హాజరైన తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్ మీనాక్షి

2లో



# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

- పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక
- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం- నీలగిరివార్త :**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో

మిగతా 2వ పేజీలో...

## 3 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం

2లో

# డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు అత్యాధునిక పరికరాలు

- రూ.100 కోట్లతో కొనుగోలుకు సర్కారు నిర్ణయం
- దేశానికి రోల్‌మోడల్‌గా ప్రకృతి విపత్తుల విభాగం
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం ఏర్పాటు
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్స్‌డ్ వెదర్ స్టేషన్లు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఫైవ్‌స్టార్ వసతులు

- సంగారెడ్డి జిల్లాలో రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణానికి శంకుస్థాపన

2లో

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒకరోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్,

మిగతా 2వ పేజీలో...



# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

## మొత్తం 35 అంశాలపై చర్చ

**అమరావతి- నీలగిరివార్త :**

ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి

మిగతా 2వ పేజీలో...

# జాతర ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



**ములుగు- నీలగిరివార్త:** సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. సమ్మక్క జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీషర్టులు పంపిణీ చేశారు. భక్తుల కొంగుబంగారమైన సమక్క జాతరకు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు.

# రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఫైవ్‌స్టార్ వసతులు

**పటాన్‌చెరులో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నిర్మాణానికి మంత్రుల శంకుస్థాపన**



**సంగారెడ్డి- నీలగిరివార్త :** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకట స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫైవ్ స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు.

# 'మహా' విషాదం

- మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అకాల మరణం
- విమాన ప్రమాదంలో 'మహా'నేత సజీవ దహనం
- సహాయకులు, పైలెట్లు నలుగురు దుర్మరణం



**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్ క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్ప కూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంతా కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో–పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది.

# పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

**ఉపాధిని మార్చడంపై నిరసనలో మహేశ్ కుమార్**

**మెదక్- నీలగిరివార్త:** ప్రధాని మోడీ పేదవాళ్ళ నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస–్తున్నాడని టీ పీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ మెదక్ జిల్లాలో నరేగా బచావో, బీజేపీ హటావో నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మోడీ గరీబోళ్లను కష్ట దుతున్నారని అన్నారు. పనికి ఆహర పథకం కోసం సోనియా గాంధి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారని చెప్పారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..

విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# బోధనలో నాణ్యత పెరగాలి: సిఎస్

**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. బుధవారం సచివాలయంలో సమీక్షా నిర్వహించారు. పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటివేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు.

# మేడారంలో 108 బైక్ అంబులెన్స్‌లు

**ములుగు :** సమ్మక్క మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది. మొత్తం 40 అంబులెన్స్‌లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.





# కొలువుదీరిన కన్నెపల్లి కల్పవల్లి



- సారలమ్మ రాకతో పులకించిన మేడారం
- ఎదురుకోళ్లతో స్వాగతం పలికిన భక్తజనం
- భారీ భద్రత నడుమ వడ్డేలను తరలించిన పోలీసులు
- భక్తుల ఉత్కంఠ మధ్య గద్దెపై కొలువుదీరిన సారలమ్మ
- నేడు సమ్మక్క రాక కోసం భక్తులు ఎదురుచూపు

**వరంగల్ - నీలగిరివార్త :** మేడారం భక్త జనసంద్రమైంది. కన్నెపల్లి కల్పవల్లి సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో మహాజాతరకు అంకురార్పణ జరిగింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కన్నెపల్లి ఆలయంలో వడ్డెలు(పూజారులు) ప్రత్యేక పూజలు చేశారు. పూజారి కాక సారయ్య, కాక కిరణ్ కన్నెపల్లిలోని ఆలయంలో పుట్టమన్నుతో అలికి ముగ్గులు పెట్టారు. అదే సమయంలో మేడారంలోని సమ్మక్క గుడి దగ్గర కూడా పూజలు నిర్వహించారు. పూజారి సిద్ధబోయిన మునీందర్ తన ఇంటి వద్ద పూజలు నిర్వహించి పసుపు, కుంకుమలు తీసుకొని సమ్మక్క గుడికి చేరుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ అలికి ముగ్గులు పెట్టారు. రాత్రి 10 గంటల ప్రాంతంలో కన్నె పల్లి నుంచి జంపన్న వాగు మీదుగా సారలమ్మ గద్దెకు చేరింది. వాగు రూపంలో ఉన్న తన తమ్ముడిని సారలమ్మ స్పృషిస్తుందని పూజారులు చెబుతారు. ఈ సమయంలో వడ్డెలను సారలమ్మ దేవత ఆవహిస్తుందని అంటారు. కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య సారలమ్మను గద్దెకు చేర్చారు. మంగళవారం సాయంత్రం పూనుగొండ్లలో బయల్దేరిన సమ్మక్క భర్త పగిడిద్దరాజును పస్రా మీదుగా మేడారం తరలించారు. సారలమ్మ భర్త గోవిందరాజు కూడా మేడారంలో గద్దెపైకి చేరారు.

## జాతర తొలిరోజే విషాదం

ములుగు:మేడారం జాతరలో పవిత్ర జంపన్నవాగులో స్నానం చేయడానికి దిగిన మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ (45) అనే భక్తుడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందాడు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చిన కిరణ్, సంప్రదాయం ప్రకారం పుణ్యస్నానం ఆచరించేందుకు వాగులోకి దిగినప్పుడు ఈ విషాదం చోటుచేసుకుంది. అతని మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ఘటన జాతరలో పాల్గొంటున్న భక్తుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.



# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

**పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. ఆక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెపా–్పరు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ. 12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగువ–ుతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపా–యాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.

# సమా'ధానం చెప్పండి'!

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే.

**బిఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు : దానం**

తెలంగాణలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై, ఆయన స్పీకర్ కు వినతిపత్రం అందజేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దానం నాగేందర్ ఘాటుగా ఖండిస్తూ, ఆ పిటిషన్‌ను కొట్టి వేయాలని స్పీకర్‌ను కోరారు. అఫిడవిట్‌లో దానం నాగేందర్ తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, అలాగే పార్టీ తనను సస్పెండ్ చేసినట్లు సమాచారమూ అధికారికంగా తనకు అందలేదని స్పష్టం చేశారు.

# 3 నుంచి సిఎం ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

మొదటిపేజీ తరువాయి..

అంతర్గత విబేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్ర–స్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస–్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు అత్యాధునిక పరికరాలు

మొదటిపేజీ తరువాయి..

హైడ్రా, ఐసిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ఫైర్/ సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణాకేంద్రాన్ని, అ వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
29.01.2026


## నారాయణఖేడ్‌లో గాత్రి ఆసుపత్రిలో ఆర్థో వైద్య సేవలు

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 28:**



నారాయణఖేడ్ పట్టణంలోని గాత్రి ఆసుపత్రిలో ఎముకలు, కీళ్ల వ్యాధుల చికిత్సకు నిపుణులైన డాక్టర్ ఉపేందర్ సాతేల్లి ఎంబీబీఎస్ (ఓఎస్ఎం), ఎంఎస్ ఆర్థో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఎముకల నొప్పులు, కీళ్ల సమస్యలు, ఫ్రాక్చర్లు, ప్రమాదాల్లో గాయాలు, మోకాలి నొప్పులు, వెన్నెముక సంబంధిత సమస్యలకు ఆధునిక వైద్య విధానాలతో చికిత్సలు అందిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.డాక్టర్ ఉపేందర్ సాతేల్లికి ఆర్థోపెడిక్ విభాగంలో విశేష అనుభవం ఉండటంతో పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా రోగులు గాత్రి ఆసుపత్రికి వస్తున్నారు. రోగుల సమస్యలను శ్రద్ధగా విని సరైన చికిత్స అందించడం వల్ల ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.ఎముకలు, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారు గాత్రి ఆసుపత్రిలో డాక్టర్ ఉపేందర్ సాతేల్లిని సంప్రదించి చికిత్స పొందవచ్చని ఆసుపత్రి వర్గాలు సూచించాయి.

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

బీజేపీ సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు మాతృశ్రీ నగర్ లో మిత్రులు , శ్రేయోభిలాషులు , బిజెపి పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత శాలువాలతో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొక్కలు బహుమతి గా అందించి పూల బోకేలు అందిస్తూ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గరికిపాటి మోహన్ రావు ,శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,సారంగ పానీ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,మియాపూర్ డివిజన్ 108 అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ , జనసేన శేరిలింగంపల్లి అధ్యక్షుడు ప్రేంకుమార్ ,మాణిక్యం , నాగేశ్వర్ గౌడ్ , రాధాకృష్ణ , గణేష్ ముదిరాజ్, దుర్గా ప్రసాద్, విజేందర్, రాఘవేంద్రరావు , బీజేవైఎం మన్యం,కిలారి మనోహర్ , మహేష్ యాదవ్,మన్నేపల్లి సాంబశివరావు, పొలిటికల్ అనలిస్ట్ కన్నికంటి ప్రభాకర్ రావు, నరేశ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాజేష్ గౌడ్, కామినేని శ్రీనివాసరావు, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక టెక్నాలజీతో అధునాతన వైద్య సేవలను అందరికీ అందించాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఆల్విన్ కాలనీ లో డాక్టర్ ఆర్.వి.అరుణేంద్ర, డాక్టర్ భార్గవి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాఘవి హాస్పిటల్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆధునిక టెక్నాలజీతో కూడిన అధునాతన వైద్య సేవలను ప్రజలకు అందిస్తూ మానవసేవయే మాధవసేవగా దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ మాజీ డాక్టర్ రెడ్డి వేణు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, మక్సూద్ అలీ, సుధీర్, బ్రహ్మానంద చారి తదితరులు పాల్గొన్నారు.





## మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

రావి నారాయణరెడ్డి నగర్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఈరోజు దీపక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతల్ ఆర్ఎంసి హాస్పిటల్ వారి సహకారంతో జరుగుతున్న మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా స్థానిక బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు ఎంఈఓ, జెమిలి కుమారీ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సాతాల గోపాల్ ,శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు లకోజి మురళీకృష్ణ, అధ్యక్షుడు కూడిపూడి భాస్కర్, శ్రీ విశ్వకర్మ అధ్యక్షుడు సింహాద్రి జోగారావు, పాండు ముదిరాజ్, శంకర్ నాయుడు, రాజు, శారద, శ్రీనివాస్, గోవింద్, పాస్టర్ ప్రకాష్, శంకర్ నాయుడు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, వసంత ,కవిత, దీపక్ ఫౌండేషన్, ప్రాజెక్ట్ కార్డినేటర్ డి వెంకటేష్, మరియు, దీపక్ ఫౌండేషన్ స్టాఫ్, కమ్యూనిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.




# అరూరి బాటలో ఆ నలుగురు!
# సొంత గూటికి చేరనున్నారా?

**- బీఆర్ఎస్ లో స్వేచ్ఛ,రాజసం బీజేపీ, కాంగ్రెస్‌లోఅనుభవించలేని దుస్థితి?**
**- తగిన గౌరవం దక్కడం లేదా? మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారా?**
**- అరూరి రమేశ్ ఉదంతమే నిదర్శనం అంటున్న విశ్లేషకులు**





**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు మళ్లీ సొంత గూటికి మళ్లుతున్నారా? బీఆర్ఎస్ లో ఉన్న స్వేచ్ఛ, రాజసం బీజేపీ, కాంగ్రెస్‌లో అనుభవించలేక పోతున్నారా?లేక అక్కడి నాయకత్వం తో పొసగ లేకపోతున్నారా? తగిన గౌరవం దక్కడం లేదా? ఏమైతేనేమి కానీ, మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారా? అంటే అరూరి రమేశ్ ఉదంతమే నిదర్శనంగా విశ్లేషకులు భావిస్తున్నారు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ గత 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత కొన్నాళ్లకే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

**అప్పటి నుంచి బీజేపీలోనే**

**కొనసాగుతున్న ఆయన తాజగా**

ఈ ఏడాది జనవరి 26న బీజేపీకి రాజీనామా చేశారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతానని ప్రకటించారు. దీనిపై బీఆర్ఎస్ అధిష్ఠానం కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఈ మేరకే ఆయన తన అనుయాయులు, అభిమానాలు, కార్యకర్తలతో చర్చించారు. వరంగల్‌లో లేదా వర్ధన్నపేటలో జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో బీఆర్ఎస్‌లో చేరనున్నారు.అరూరి రమేశ్ బీజేపీకి రాజీనామా చేయడంతో మరికొందరిపై చర్చ జరుగుతున్నది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఓ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల అంశం తెరమీదికి వచ్చింది ఇదే సమయంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎమ్మెల్యేల అంశం కూడా చర్చనీయాంశమైంది. ఆ నలుగురు బీఆర్ఎస్ కీలక నేతలతో తమ అభిమతాన్ని వెల్లడించినట్టు తెలిసింది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజ వర్గం నుంచి 2023లో పోటీ చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆ తర్వాత కొన్నాళ్లకే ఆ పార్టీని వీడారు. బీజేపీలో చేరిన ఆయన 2024 లోక్ సభ ఎన్నికల్లో నల్లగొండ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బలమైన క్యాడర్ కలిగి ఉండి ఎమ్మెల్యేగా ఒక వెలుగు వెలిగిన సైదిరెడ్డి ఇప్పుడు అంతగా ప్రాధాన్యం లేకుండా ఉన్నారని బోధపడింది. ఇప్పటి వరకూ నియోజకవర్గంలో మరో నేతను అధిష్ఠానం ఏర్పాటు చేయలేకపోయింది. దీంతో ఆ ఖాళీని భర్తీ చేసి మళ్లీ ఫామ్‌లోకి వచ్చేందుకు బీఆర్ఎస్ ముఖ్యులతో ఆయన మంతనాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. అరూరి రమేశ్ దారిలోనే పయనిస్తారని తెలుస్తున్నది.బీఆర్ఎస్ హయాంలో విప్‌గా కొనసాగిన గువ్వల బాలరాజు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే. నాగర్ కర్నూలు జిల్లాకు బీఆర్ఎస్ పార్టీకి ఆయన అధ్యక్షుడిగా కొనసాగారు. ప్రలోభాలకా, భవిష్యత్తును చూసుకున్నారో? ఏమో కానీ బీఆర్ఎస్ ను వీడి ఆయన కూడా బీజేపీలో చేరిపోయారు. అక్కడ ఎలాంటి ప్రాధాన్యం లేకపోగా, ఇక్కడ ఉన్న దర్జా, హవా కనిపించడం లేదని తెలిసిపోయింది. తొలుత బీఆర్ఎస్ పై గర్జించిన ఆయన తాజాగా పల్లెత్తి మాట కూడా అనలేకపోతున్నారు. దీంతో ఆయన కూడా అరూరి రమేశ్ దారిలో బీఆర్ఎస్‌లోకి పయనమయ్యారని గుసగుసలు.బీఆర్ఎస్‌లో దర్జా అనుభవించి, 2023లో ఎమ్మెల్యేలుగా గెలిచి తొలినాళ్లలోనే కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి. వీరిద్దరికీ సొంత నియోజకవర్గాల్లో అసలు కాంగ్రెస్ నేతలు కుంపటి పెట్టి కూర్చున్నారు. వీరిద్దరికీ నియోజకవర్గాల్లో ప్రాధాన్యం లేకుండా చేస్తూ, బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెడుతూ ఇరుకున పెడుతున్నారు.ఏకంగా అసలు కాంగ్రెస్ కార్యకర్తలు ఒకింత ముందుకేసి బహిరంగంగా ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పిస్తున్నారు. వారు చేపట్టిన కార్యక్రమాలపై కొన్ని సందర్భాల్లో దాడుల, దౌర్జన్యాలకు దిగిన సందర్భాలు లేకపోలేదు. ఇటీవల గూడెం మహిపాల్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికలపై చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరు కూడా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, అధిష్టానం కోసం ఎదురు చూస్తున్నారని తెలుస్తున్నది. బీఆర్ఎస్ పార్టీ కూడా అదేచూస్తున్నది వచ్చే ఎన్నికల నాటికి బలం పుంజుకోవాలంటే ఇలాంటి నేతలను దూరం చేసుకోవడం కంటే దగ్గరికి తీసుకోవడమే మేలని భావిస్తున్నట్టు పరిణామాలు చెప్తున్నాయి.

# రాష్ట్రంలో అబ్కారీ శాఖలో మరో భారీ కుంభకోణం

**- బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్ రావు సంచలన ఆరోపణలు- మైక్రో బేవరేజీల కోసం అప్లికేషన్లు లాటరీలు ఎందుకు తీయలేదు?**
**- టెండర్లవిషయంలో ఒక నేత అల్లుడుకి మంత్రి కొడుక్కికావాలని పట్టు**



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణలో మరో కొత్త స్కామ్ జరుగుతోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి సంచలన ఆరోపణలు చేశారు.అబ్కారీ శాఖలో ఓ ముఖ్యనేత, మంత్రి కోటా కింద అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన హరీశ్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖలో కొత్తగా మైక్రో బేవరేజస్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని ఇందుకోసం 110 అప్లికేషన్లు వస్తే తొలుత 25 ఇవ్వబోతున్నట్లు చెప్పారు. అయితే ఇందులో మంత్రి కోట 4, మరో ముఖ్య నేత కోట కింద 21 మైక్రో బెవరేజులను సెలెక్ట్ చేసుకున్నారని పంచుకున్నారని ఆరోపించారు. ఈ మధ్య ముఖ్య నేతకు తోడై, నీడై, ఇంట్లోనే ఆ నాయకుడు ఉంటున్నాడని ఈ మధ్య వార్తల్లో కూడా ఉన్నారని ఆరోపించారు. కారు నేరుగా ముఖ్య నేత ఇంట్లోకి వెళుతుందని, ఈ మధ్య ఈ ముఖ్య నేత తిరుపతి వెళ్తే సదరు నేత నీడగా వెంటే ఉన్నాడని ఆరోపించారు. ఒక్కో బ్రేవరీకి 1.80 కోట్లుగా ధర నిర్ణయించారని ఇందులో రూ.ఒక్కటిన్నర కోటి ముఖ్యనేతకు, మిగతా రూ.30 లక్షలు తోడు నీడ కు అని ఆరోపించారు. 21 తోడు నీడ ఫైనల్ చేసుకుంటే 4 మంత్రి ఫైనల్ చేసుకున్నారన్నారు.మైక్రో బేవరేజీల కోసం 110అప్లికేషన్లు వచ్చాయని అంటున్నారని అలాంటప్పుడు వైన్స్ లకు లాటరీ తీసినట్టు వీటికి ఎందుకు లాటరీ తీయడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా లిక్కర్ సరఫరా చేసే సంస్థలకు 4500కోట్లు బకాయిలు పడ్డారని, కొన్ని బకాయిలు 16 నెలలకు పైబడి ఉన్నాయన్నారు. గతంలో ఎన్నడు కూడా ఈ విధమైన పరిస్థితి లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 15 రోజుల్లో చెల్లింపులు జరిగేవన్నారు. బకాయిల వల్ల సరఫరా ఆగిపోయిందని దీంతో చాలా షాప్‌లలో సరుకు అందుబాటులో లేకుండా పోతోందన్నారు. ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు కూడా సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించాయని లేఖలు కూడా రాశాయన్నారు. వాటాల పంపకాల్లో తేడాతోనే బకాయిలు నిలిచిపోయాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో మరికొన్ని బ్రాండ్స్ నిలిపివేసే పరిస్థితి ఉన్నదని దీనితో ప్రభుత్వం ఆదాయం పడిపోతోందన్నారు. ఇప్పటికే హాలోగ్రామ్ టెండర్లు విషయంలో ముఖ్య నేత అల్లుడుకి, మంత్రి కొడుక్కి కావాలని పట్టుపట్టారని ఆరోపించారు.

**బీర్ కంపెనీలకు ఉన్న ప్రాధాన్యత**

**రైతులకు లేదు**

ఈ ప్రభుత్వం బీర్ కంపెనీలకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇవ్వడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. మీకు బీర్ల కంపెనీలు ముఖ్యమా... రైతులు ముఖ్యమా అంటే బీరు కంపెనీలే ముఖ్యం అంటున్నారని ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సింగూరు డ్యాం రిపేర్ పేరు మీద రైతులకు క్రాఫ్ హాలిడే ప్రకటించారని ఈ ప్రాజెక్టు కింద. 40వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదన్నారు. మెదక్ జిల్లా ఘనపూర్ ఆయకట్ట కింద 30వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. ఇదే సంగారెడ్డి జిల్లాలో ఉన్న బీరు కంపెనీలకు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా నీటి సరఫలా జరుగుతోందని ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా? లేక రైతు ప్రభుత్వమా? అని నిలదీశారు. అబ్కారీ శాఖ స్పెషల్ సీఎస్ సంగారెడ్డి జిల్లాకు వెళ్లి నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై రైతులకు నీటి సప్లై ఆపి బీర్ల కంపెనీలకు నీటి కొరత రాకుండా చూడండని ఆదేశించారని ఆరోపించారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న కీలకం కానుందనడంలో సందేహం లేదు.

# సుందరయ్య రాజీనామా ఎందుకు

## -రణదీవేతో వచ్చిన గొడవేంటి

పుచ్చలపల్లి సుందరయ్య.. పరిచయం అక్కర్లేని పేరు. పొగడ్తలకీ, భుజకీర్తులకీ పొంగిపోని మనీషి. తిండీ తిప్పలకు కటకటలాడే కూలీనాలీకి గొంతుక. అలో రామచంద్రా అంటూ అల్లాడే బడుగు బలహీనవర్గాలకు అండాదండ. ఎర్రజెండా అంటే పీక్కోసుకునే వారి ముద్దుబిడ్డ. అందరూ పిలుచుకునే పేరు సుందరయ్య. పార్టీ వర్గాలకు పీఎస్. మార్క్సిజం పొడగిట్టని వాళ్లకు కమ్యూనిస్టు గాంధీ. పుట్టింది- ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా ఎగిసిపడే మేడే నాడు. 72 ఏళ్ల బతుకులో- తెలివిడి వచ్చిందగ్గర్నుంచీ తన కోసం కాకుండా పరుల కోసం- అర్ధశతాబ్దానికిపైగా పరితపించి 1985 మే 19న ఎర్రజెండాను చుట్టుకుని అరమరికలు లేని అధోజగత్ ను దేవులాడుకుంటూ వెళ్లిపోయారు. అనేకానేక చారిత్రక సంఘటనల రూపశిల్పి. సమాజ మూల మలుపులకు ప్రత్యక్ష సాక్షి. ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వదులుకుని సమష్టి వ్యక్తిత్వాన్ని అలవరచుకున్న వారు. కల్లోల సంధ్యలో సంఘర్షణ పడిన వారు. సరిగ్గా ఆయన వర్ధంతి నాడే నా చేతికో పుస్తకం అందింది. దాని పేరే సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి నా రాజీనామా.

...

గుర్రం విజయకుమార్. సీపీఐ ఎంఎల్ నాయకుడు. సిద్ధాంతం చదివిన వారు. ఆయన నాకీ పుస్తకం ఇమ్మన్నారంటూ- ఆయన మిత్రుడు, నాకూ పరిచయమున్న- ముప్పాళ్ల భార్గవ శ్రీ ఫోన్ చేశారు. విజయవాడ ఏలూరురోడ్డులోని విశాలాంధ్రలో ఇవ్వండి నేను తీసుకుంటానని చెప్పా. అనుకున్నట్టే ఆయన అక్కడిచ్చిన పుస్తకాన్ని ఆ సాయంత్రం తెచ్చుకున్నా. సుందరయ్య వర్ధంతినాడే ఈ పుస్తకం నా చేతికందడం కాకతాళీయమే కావొచ్చు కానీ గుర్రం విజయ్ కుమార్ నాకు ఎందుకిమ్మన్నారో తెలియదు. కమ్యూనిజమంటే మోజే తప్ప చదివింది తక్కువ. వృత్తిధర్మంలో భాగంగా చాలా ఏళ్లపాటు కమ్యూనిస్టు పార్టీల వార్తలు రాశా. బహుశా అదే కారణమై ఉండొచ్చు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, కుమ్ములాటలు, రాజీనామాలాంటి వార్తలంటే పత్రికలకు, విలేఖర్లకు మక్కువెక్కువ. చాలా సందర్భాలలో నేనూ అలాంటి తుంటరి వార్తలు రాసి కొందరి చీవాట్లు, మరికొందరి మెచ్చుకోళ్లు పొందా. అది కూడా కారణమేమో. ఏమైతేనేం, డబ్బులు ఎవరికీ ఊరికే రావన్న యాడ్ కి భిన్నంగా ఈ పుస్తకం నాకు ఉద్దరగానే దక్కింది.

.....

1970-1980ల మధ్యకాలం.. దేశానికి గడ్డుకాలం. రైతాంగ పోరాటాలు, ఎత్తుగడల పంథాలు సన్నగిల్లాయి. అధికారమే సర్వస్వమైంది. కాంగ్రెస్ కు పోటీ కమ్యూనిస్టులనే భావన సడలింది. మతమంటూ శివాలెత్తినోళ్లు ఓ పక్క, మితిమీరిన దేశభక్తులొకపక్క. ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ పెట్టింది. తిట్టినోళ్లందర్నీ ఈడ్చిఈడ్చి కొట్టింది. గొంతెత్తితే పీకమీద కాలేసి తొక్కినంత పన్జేసింది. జైళ్లు నిండాయి. కీచు గొంతుకలు తప్ప పెద్ద నోళ్లు మూతపడ్డాయి. ఆ ఎమర్జెన్సీ కమ్యూనిస్టుల్లోనూ కలతలు రేపింది. కక్కా, మింగాలేకుండా చేసింది. మితవాదుల సడుగులిరిగాయని సంతోషపడాలో జనశక్తుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉడిగాయని బాధపడాలో తెలియని సందర్భం.

1975 ఆగస్టు 22... రాజీనామాపై..

ఈ తేదీకి ముందే అంటే 1975 జూన్ లోనో జూలైలోనో పుచ్చలపల్లి సుందరయ్య సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. 1975 ఆగస్టు 8న ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో సుదీర్ఘంగా వివరించారు. అందుకే ఈ పుస్తకం 128 పేజీలైంది. ఎవరెవరితో ఏయే విషయాలపై ఘర్షణ పడాల్సి వచ్చిందో, ఎందుకు పడాల్సివచ్చిందో రాశారు. అయితే ఇవన్నీ దేశాన్ని ఎలా నడపాలనే దానిపై అభిప్రాయభేదాలే తప్ప సొంత ఆస్తుల కోసమో పదవుల కోసమో వచ్చినవి కావు. మొత్తం పది అంశాలపై సుందరయ్యకి పొలిట్ బ్యూరోతో, కేంద్రకమిటీతో తేడాలున్నట్టు తేల్తుంది. చదవాలనుకునే వారికి వీలుగా ఈ వివరణలుంటాయి. మాకినేని బసవపున్నయ్య అప్పటికే పొలిట్ బ్యూరోను వదిలేసి విజయవాడ వచ్చారు. మరో పొలిట్ బ్యూరో సభ్యుడు రామమూర్తి రాజీనామా చేశారు. బీటీ రణదీవేతో సుందరయ్యకు ఘర్షణ ఉంది. పార్టీలో మనసిప్పి మాట్లాడుకునే స్థితి లేదు. రాజకీయ, నిర్మాణ సమస్యలపై ఒకే మాట మీదుండే పొలిట్ బ్యూరోలో, కేంద్ర కమిటీలో బలం లేకుండా పోయింది. దీంతో సుందరయ్యను ఒంటరితనం వెంటాడింది. వాటన్నింటి ఫలితమే రాజీనామా అంటూ సుందరయ్య రాసుకొచ్చారు.

సుందరయ్య ఏమన్నారంటే...

ఆయన ఏమన్నారంటే..."అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటడమనే పేరిట సామ్రాజ్యవాద అనుకూల, అర్ధ సైనిక ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్. గుండెకాయగా ఉండే జనసంఘ్ తో సమష్టి పోరాటాలకు అనుకూలంగా కేంద్ర కమిటీ మెజారిటీ తీర్మానించింది. అది మన పార్టీకీ, ఇటు దేశంలోనూ, విదేశాల్లో ఉండే ప్రజాస్వామిక సమూహాలలో నష్టదాయకమని, సామ్రాజ్యవాద వ్యతిరేక సోషలిస్టు శక్తులు వేరుపడడానికి దారి తీస్తుందని భావిస్తున్నా... "

"మనం ఒక విప్లవకర పార్టీగా, కార్మికవర్గ పార్టీగా మార్క్సిజం లెనినిజం పునాదిగా ఉన్న మన పార్టీ నిజమైన విప్లవకర పార్టీని నిర్మించే కర్తవ్యాన్ని తీవ్రంగా చేపట్టడం లేదని భావిస్తున్నా"

"పొలిట్ బ్యూరోను ఐక్యపరచలేక పోతున్నా. అనేక సమస్యలపై అంగీకరించలేకపోతున్నా. అందువల్ల నేను పార్టీ, ప్రజా ఉద్యమాల పురోగతికి అడ్డం కావడం లేదు గదా అని రెండేళ్లుగా ఆలోచించి" రాజీనామా నిర్ణయానికి వచ్చారు.

ఎంత మానసిక క్షోభపడి ఉంటారో...

సొంతబిడ్డలా సాకి సంతరించి జవసత్వాలను కూడబెట్టిన పార్టీ పదవులకు రాజీనామా చేయడానికి ముందు ఆయనెంత మానసిక క్షోభ పడి ఉంటారో ఊహించవచ్చు. గత్యంతరం లేని స్థితిలోనే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చు. ఆ రాజీనామా పత్రం ఊళ్లలోని కార్యకర్తల వరకు వెళ్లాలని, అందరూ చదవాలని, మాట్లాడాలని కోరుకున్నారు. ఇలా చేయడం ఒక్క కమ్యూనిస్టులకే సాధ్యమవుతుంది. అందువల్లే ఆయన తన రాజీనామా లేఖను పార్టీ పత్రికలోనూ ప్రచురించాలని కోరారు.

తప్పుల్ని దిద్దుకుని ముందుకెళ్లాలంటే...

కమ్యూనిస్టులు ఇప్పుడు కత్తుల వంతెనపై నడుస్తున్నారు. అస్తిత్వ పోరాటం చేస్తున్నారు. ఒకప్పుడు ఇదే సుందరయ్య పార్లమెంటులో నెహ్రూ, పటేల్ మీద మీసం మెలేసినోడు.




కాంగ్రెస్ పై కాలుదువ్వినోడు. కానీ నేడెక్కడ? 4వేల మందిని బలిదానం చేసిన తెలంగాణ సాయుధ పోరు గడ్డపై కమ్యూనిస్టుల ఊసు లేదు. 30 ఏళ్లు ఎదురులేకుండా గెలిచిన పశ్చిమ బెంగాల్ లో ఎక్కడ??, త్రిపురలో ఎక్కడ??.. కేరళలో లేకుంటే కమ్యూనిస్టులు కనుమరుగయ్యారని ఊదరగొట్టేవారు..

ఇటువంటి గడ్డుకాలంలో కామ్రేడ్ గుర్రం కోటయ్య మెమోరియల్ కమిటీ (పొన్నెకల్లు, గుంటూరు జిల్లా) ఈ పుస్తకాన్ని తీసుకొచ్చింది. ఎటువంటి వ్యాఖ్యానాలు లేకుండా ఉన్నదున్నట్టు పాఠకుల ముందుంచింది. ఇప్పటికే ఈ పుస్తకం చేరాల్సిన వాళ్లకి చేరింది. చదివి అర్థం చేసుకున్నోడికి చేసుకున్నంత. కమ్యూనిస్టు పార్టీలకు కొత్త జవసత్వాలు ఇవ్వాలనుకునే వారు ఈ పుస్తకాన్ని కచ్చితంగా చదవాల్సిందే. లోపాలెక్కడున్నాయో వెతకాల్సిందే. దాపరికం లేకుండా మాట్లాడాల్సిందే. పూర్వవైభవానికి నిచ్చెన మెట్లు వేయాల్సిందే. పుస్తకం చివరిపేజీలో తరిమెల నాగిరెడ్డికి నివాళులర్పిస్తూ సుందరయ్య చేతిరాతతో రాసిన లేఖ వేయడం బాగుంది. పీఎస్, సీసీ, పీబీ లాంటి అబ్రివేషన్స్ కి పూర్తి పేర్లు ఒక్కసారైనా రాస్తే ఇప్పటివాళ్లకు తెలుస్తుంది.

పుస్తకం కావాల్సిన వాళ్లు కర్నాటి వెంకటరామ్ సెల్ నెంబర్ 9848365778కి ఫోన్ చేయండి. ధర వంద రూపాయలు

# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి. భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి. ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు. ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యయనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి, తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి, తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంధాలు, వ్యాసాలు రచించాడు. నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో, మౌలిక భాషా పరిశోధకుల్లో, ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు. గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని, సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు. భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు. తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే. వ్యవసాయ, చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

### బాల్యం ఉద్యోగం

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు. తల్లి భారతమ్మ, తండ్రి సుబ్రహ్మణ్యం, భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ. (ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు. ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962). ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్థంగా నిర్వహించారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు. అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

### ఇతర దేశాలు ఆహ్వానాలు

అనేక విదేశీయ విద్యాలయాలు, అమెరికా, జపాన్, జర్మనీ, రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి. వాటిలో స్టాన్‌ఫర్డ్‌లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్స్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్‌జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి. లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు, ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌కు అధ్యక్ష పదవులు, లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం, డిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కిండంలోని రాయల్ సొసైటీ అఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే. సాధారణంగా అమెరికాలో పీహెచ్‌డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు. ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

### గౌరవాలు

కొత్త డిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్‌లో తెలుగు అకాడమి (హైదరాబాదు), సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస్ (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త డిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ అఫ్ లాంగ్వేజస్ లోను వీరు సభ్యులు. తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్ట్యూట్‌లో వీరు చేసిన కృషి విశిష్టమయినది. భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు. దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

### ఆరు దశాబ్దాల కృషి

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని, వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే. దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు. తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు. అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి



ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు, ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను, విధివిధానాలు నిర్ణయించారు. ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.

భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు. దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది. చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.

### మాండలికాల సేకరణ

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు.

# రామప్రభు సేవా కార్యక్రమాలను ప్రశంసించిన పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ 240 డివిజన్ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు తన సొంత ఖర్చుతో ఫాగింగ్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ దోమల ఫాగింగ్ వాహనాన్ని ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ప్రారంభించారు. రామప్రభు మియాపూర్ డివిజన్ లో చేస్తున్న సేవా కార్యక్రమాలను, అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యుల యొక్క కృషిని అభినందించారు. వర్షాకాలం, చలికాలంలో వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నుండి ప్రజలను కాపాడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రజా ఆరోగ్య భద్రత వారి ఆరోగ్యానికి తాము ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం,రాజశేఖర్, గిరి, శివయ్య,దయాకర్, హరినాథ్, శ్రీనివాస్, సోమేశ్వర్, కాంతయ్య, శ్రావణ్, ప్రశాంత్, అజయ్, కిరణ్, ప్రవీణ్, రజనీకాంత్, వెంకట్ రెడ్డి, బన్నీ, చరణ్, రాజు, సాయి, రఘు, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు .



# హైదర్ నగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా వివిధ ప్రాంతాల్లో కరెంటు కోతలు: ఏ ఈ మాధురి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హైదర్ నగర్ 33 బై 11 వేసింది కేళి మరమ్మత్తుల కారణంగా గురువారం రోజు ఉదయం 10 గంటలకు కెపిహెచ్బి ఎస్ఎస్ తోపాటు జయభారత్ నగర్ నిజాంపేట్ రోడ్ నందమూరి నగర్ బృందావన్ కాలనీ హైదర్నగర్ గ్రామము వరకు విద్యుత్ కోత ఉంటుందని ఏ ఈ మాధురి ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు ప్రశాంత్ నగర్ 11 కెవి మరమ్మతుల కారణంగా 33 బై 11 మయూరి నగర్ ఎస్-ఎస్ పరిధిలోని ప్రశాంత్ నగర్ మయూరి నగర్ పార్ట్ ఎస్బిఐ బ్యాంక్ రోడ్ వాటర్ ట్యాంక్ జి ఎల్ ఆర్ కాలనీ ఓల్డ్ ఏజ్ హోమ్ ఇంద్రమ్మ కాలనీ ఫేస్ వన్ వెంకట్రాయ నగర్ ప్రాంతాలలో విద్యుత్ కోత ఉంటుందని తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని హైదర్ నగర్ ఏ ఈ మాధురి విజ్ఞప్తి చేశారు.



# అంగ రంగ వైభవంగా నల్లూరి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న యలమంచిఉదయ్ కిరణ్, టీం సభ్యులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ తమ మియాపూర్ బృందంతో కలిసి, మియాపూర్‌లో నిర్వహించిన మియాపూర్ డివిజన్ బిజెపి నాయకులు నల్లూరి పట్టాభిరామ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లూరి పట్టాభిరామ్ కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం కి ఆకుల లక్ష్మణ్,చాడ కిరణ్ రెడ్డి ,వాసు ,గోకినేపల్లి రమేష్, వంశీ, రత్నాచారి, వినోద్, నాగ సాయి, బొబ్బ సాయి తదితర యువ నాయకులు హాజరై కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. నల్లూరి పట్టాభిరామ్ గారికి మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరింత పురోగతి కలగాలనీ ఆకాంక్షించారు.



# తాండూరు పట్టణంలో మొదలైన ఎన్నికల సందడి





- మొదటిరోజు 11 నామినేషన్లు
- బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు మొదటి నామినేషన్ దాఖలు

**తాండూరు, జనవరి 28 నీలగిరి వార్త:**

తాండూరు పట్టణంలో ఎన్నికల సందడి మొదలైంది. మొదటి రోజే 11 నామినేషన్లు వేశారు. బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు మొదటి నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఉదయం 12 గంటలకు కుటుంబ సభ్యులు దీపా నర్సింలు, సావిత్రమ్మ, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి, బాబాయ్ శ్రీశైలం రెడ్డి, రాజు గౌడ్, వెంకట్ రెడ్డి, శ్యామ్ రెడ్డి లతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం వారు మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ ఎన్నికలలో 30 సీట్లకు పైగా గెలుపొంది గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి ఉంది తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమే అన్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో తాండూర్ మున్సిపల్ లో చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

ముగిసిన మొదటి రోజు నామినేషన్ ప్రక్రియ.

**మొత్తం 11 నామినేషన్ దాఖలు.**

వార్డు 1 దనసిరి నాగలక్ష్మి (బిఆర్ఎస్),వార్డు 8 తలారి సాయప్ప (కాంగ్రెస్),వార్డు 10 పట్లోళ్ల నర్సింలు (బిఆర్ఎస్), వార్డు 14 మ్యాతారి హిందూ సురేష్ (కాంగ్రెస్),వార్డు 15 బొబ్బిలి శోభారాణి (బిఆర్ఎస్), వార్డు 16 నారశ్రీలత(కాంగ్రెస్),వార్డు 20 బిర్కట్ జ్యోతి రఘు (కాంగ్రెస్), వార్డు 23 గడ్డల పరిమళ(బిఆర్ఎస్),వార్డు 24 పోలీస్ బాలకృష్ణ రెడ్డి (కాంగ్రెస్),వార్డు 28 నాగారం మల్లేశం (బీజేపీ)వార్డు 30 మహమ్మద్ సాబియా ఫాతిమా (బిఆర్ఎస్) లు నామినేషన్ వేసినట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నామినేషన్ల కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ తో పాటు, మండల తహశీల్దార్ తారా సింగ్ పర్యవేక్షించారు. తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య, పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి






**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, న్యూ వివేకానందనగర్‌లో ఉన్న విఘ్నాన్ సుధా టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఉచిత ఆరోగ్య శిబిరం కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా లికుత్బు ల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మరియు స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి గారు మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధులకు మొదటి ప్రాధాన్యత. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ . మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి. రాజేందర్ రెడ్డి.ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బి. ఆంజనేయులు, వినోద్ జాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ సంజీవరెడ్డి, పెంటయ్య ముదిరాజ్. సిద్దయ్య. డివిజన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్ కుమార్. అధ్యక్షులు, శివ. బి శ్రీనివాస. ఎండీ జాకీర్. సంతోష్ ముదిరాజ్. మరియు పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, వైద్యులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూములను కాపాడండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం రెవెన్యూ డివిజన్లోని జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సంబంధించి భూములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని వెంటనే అడ్డుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని నేడు కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆర్ ఐ కరీముల్లా గారికి సిపిఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండలంలో హైడ్రాధికారులు వచ్చి హెచ్చరించి నప్పటికీ అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని అధికారులు కబ్జాలు చేస్తున్న వారి పేర్లు తెలిసినప్పటికీ వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ మళ్లీ కబ్జాలు చేసుకుంటూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని సిపిఐ గా ఇచ్చిన ప్రభుత్వ భూములను కాపాడాలని లేనిపక్షంలో వచ్చే వారం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానంద్ సిపిఐ నాయకులు ఇమామ్, వంశీ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ హస్తగతం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జనవరి 28 నీలగిరి వార్త :**

మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ హస్తగతం అవుతుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూర్ మున్సిపల్ పరిధిలో వార్డ్ నెంబర్ - 9 చెందిన పట్లోళ్ళ సాయి రెడ్డి, పట్లోళ్ళ వెంకట్ రెడ్డి,పట్లోళ్ళ రాఘవేంద్ రెడ్డి, పట్లోళ్ళ ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు దాదాపు 100 మంది వార్డ్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ హస్తగతం అవ్వడం జరుగుతుందన్నారు.



# కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

షాపూర్ లోని నివాసంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని నూతనంగా ఏర్పాటైన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గాజులరామారం) వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, అనంతరం వారి కాలనీలో ఉన్న సమస్యలను కొన్నింటిని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డి కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి ఉపాధ్యక్షుడు యాకూబ్ అలి, వీరేందర్, వేణుగోపాలరావు, రవికుమార్, వెంకటేష్, మరియు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో సత్ప్రవర్తనతో ఉండాలి

- డిఎస్పీ నర్సింగ్ యాదయ్య

**తాండూరు, జనవరి 28 నీలగిరి వార్త :**

మున్సిపల్ ఎన్నికల్లో సత్ప్రవర్తనతో ఉండాలని తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ లకు తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీసిటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని ఎలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలలో పాల్గొన రాదని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకపరిచే విధంగా ప్రవర్తించిన, దుర్భాషలాడిన వారి పైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ సీఐ గూడూరి సంతోష్ కుమార్, ఎస్ఐలు పుష్పలత, సాజిద్ పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏకమై టిఆర్పి పార్టీని గెలిపించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఎన్నికలకు సన్నద్ధం కావాలని టి ఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంఛార్జ్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా టిఆర్ పి జిల్లా కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అగ్ర కులాల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బడుగు, బలహీన వర్గాలను ఎప్పటికప్పుడు మోసం చేస్తూ వస్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు.మున్సిపల్ చైర్మన్ పదవిపై అన్ని వర్గాలకు ఆశ చూపి చివరికి అన్యాయం చేయడం సూర్యాపేట ప్రజలు ప్రతిసారీ చూస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం ఈ పార్టీలు ప్రభుత్వాలు ఇప్పటి వరకు ఏమీ చేయలేదని, చేయకుండా ఎప్పుడూ మోసమే చేస్తున్నాయని ఆరోపించారు.ఈసారి సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలందరూ తెలంగాణ రాజ్యాధికార పార్టీకి చెందిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, నిజమైన ప్రజాపాలన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీయే సరైన ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ భాయ్ జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్,



కార్యదర్శి నారాయణదాసు కవిత, మహిళా ఉపాధ్యక్షురాలు కవిత, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు,కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, సూర్యాపేట మండల అధ్యక్షుడు లింగస్వామి పెన్పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షులు బొల్లె సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ మురళి, రంగన్న, కుంభం వెంకన్న, దేశబోయిన మల్లేష్, 4వ వార్డ్ టీఆర్పీ సభ్యులు మొండే గోపి, నెలచర్ల మధు ప్రజాపతి, మామిడి ఉపేందర్, కడియం వంశీ, దీపమాల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభా పాటవాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

ఈనాడు ఈటీవి ఆధ్వర్యంలో దేవరకొండ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రతిభా పోటీలలో స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూలుకు చెందిన ఈ .లాస్య( వ్యాసరచన) షాఫియా కౌసర్ (వ్యాసరచన) ఆర్. ఏడుకొండలు (చిత్రలేఖనం) ప్రధమ ద్వితీయ విజేతలుగా నిలిచి దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగింది. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల డైరెక్టర్ సి.రాజ్ కుమార్ రెడ్డి ఆనందం వ్యక్తపరుస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అదేవిధంగా జిల్లాస్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఎండి అన్వర్ హుస్సేన్, అధ్యాపక బృందం విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# అత్యాధునిక వైద్య విధానంతో ఆపరేషన్ లేకుండా చికిత్స

**- అకాలేసియా కార్డియా బాధితురాలికి ఉపశమనం**

**- మలకపేట యశోద ఆసుపత్రి వైద్య బృందం విజయం**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఆహారం మింగలేని అరుదైన వ్యాధి అయిన అకాలేసియా కార్డియాతో బాధపడుతున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన 63 ఏళ్ల మహిళకు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అత్యాధునిక వైద్య విధానంతో ఆపరేషన్ లేకుండా విజయవంతంగా చికిత్స అందించినట్లు మలకపేట యశోద ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలాజిస్టు డాక్టర్ ఎన్. కిషన్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదుర శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డు భాస్కర ఇన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీలో నొప్పి బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చేరారని తెలిపారు. వైద్య పరీక్షలు ప్రత్యేక ఎండోస్కోపిక్ మూల్యాం కనంలో రోగికి టైప్× అకలాసియా కార్డియాగా నిర్ధారణ కావడంతో మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలాజిస్టు వైద్యులు డాక్టర్ ఎన్ కిషన్ పర్యవేక్షణలో ఆధునిక పి.ఒ.ఇ.ఎమ్ (పర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటోమీ) అనే అత్యాధునిక ఎండోస్కోపిక్ చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స లేకుండానే అన్నవాహిక కండరాల ఒత్తిడిని తగ్గించి, ఆహారం సజావుగా లోపలికి




వెళ్లేలా చేసినట్లు చెప్పారు. చికిత్స అనంతరం రోగి ఆహారం మింగగలగడం పూర్తిగా మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. ఎలాంటి సంక్లిష్టతలు లేకుండా చికిత్స పూర్తయ్యిందని, రోగి ఆరోగ్యం వేగంగా కోలుకుందని పేర్కొన్నారు. యశోదా హాస్పిటల్‌లో ఉన్న అత్యాధునిక ఎండోస్కోపిక్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య బృందం సమగ్ర వైద్య నిర్వహణ వల్లే ఈ క్లిష్టమైన చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. కార్యక్రమంలో మలకపేట యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ వాసుకిరణ్ రెడ్డి, ఏజీఎం వినయ్ కుమార్, మేనేజర్ స్వాగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల సిపిఐ ని మునిసిపల్ ఎన్నికలలో ఆదరించాలి

**- మూడు వార్డులలో సిపిఐ పార్టీ పోటీ**

**- సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ఉద్యమాలు చేసినటువంటి సిపిఐ పార్టీ ని ఆదరించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో అనేక వార్డులలో నిరంతరం స్థానిక సమస్యలపై పార్టీ ఉద్యమాలు నిర్వహించిందని, పట్టణంలో పేదలకు డబుల్ బెడ్ రూములు, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని పోరాటాలు చేసింది సిపిఐ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన నిలబడటానికి సిపిఐ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 3 వార్డులలో కలిసి వచ్చే పార్టీలతో పొత్తులో భాగంగా పోటీ చేస్తుందని, అన్నారు. ప్రజా ఉద్యమాలు రథసారధిగా సిపిఐ అభ్యర్థులను ప్రజల ఆదరించి గెలిపించాలని పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. ఈ సమావేశంలో బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, ఖమ్మం పాటి రాము, రేగటి లింగయ్య, ఎండి పాషా,బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, ఐతరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జేసీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కౌంటింగ్ సెంటర్, భద్రత రూమ్, హెల్ప్ సహాయ విభాగం , ఏర్పాట్లపై ఆర్డీవో రమణారెడ్డి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తో అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు పాటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, కమిషనర్ పూర్ణచందర్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఆర్వోలు బత్తుల సాయిలు ఉన్నారు.




# ఎంజి రోడ్ లో సోనా బేకరీ & స్వీట్స్ ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సోనా బేకరిని ప్రజలు ఆదరించాలని పట్టణ ప్రముఖులు మధు గురుాజి, సోనా బేకరి యజమాని తాటికొండ ఉమాశంకర్ అన్నారు. కీ!!శే!! తాటికొండ ఉప్పలయ్య చే ప్రారంభించబడి గత 40 సంవత్సరాలుగా సూర్యాపేట పట్టణంలో నాణ్యమైన స్వీట్స్ మరియు హోమ్ ఫుడ్స్ అందజేస్తున్న "సోనా బేకరీ అండ్ స్వీట్స్" స్థానిక ఎం.జీ.రోడ్ లో నూతన బ్రాంచ్ ను పట్టణానికి చెందిన మధు గురూజీ మరియు ప్రొప్రైటర్ తాటికొండ ఉమా శంకర్ మరియు కుటుంబ సభ్యులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సైదులు ఇంకా యాక్సిస్ మరియు ఐసిఐసిఐ బ్యాంకు మేనేజర్లు మరియు స్టాప్ హాజరయ్యారు. నాణ్యమైన స్వీట్స్ మరియు బేకరీ ఉత్పత్తులను సరసమైన ధరల్లో అందించు సోనా బేకరీ & స్వీట్స్ పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నారు.





# శ్రీ శ్రీ శ్రీ రామాలయం నందు శాంతి కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీశ్రీశ్రీ రామాలయం అంబేద్కర్ నగర్ సూర్యాపేట 21వ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నాడు సీతారామస్వామి వారి శాంతి కళ్యాణం ఆలయ గౌరవ అధ్యక్షులు మీలా మహదేవ్ చే అఖండ దీప ప్రజ్వలనతో మరియు విష్ణు సహస్రనామం పూర్ణాహుతి హోమం తదుపరి సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కోసం సహకరించిన దాతలు అందరికీ ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. స్వామివారి శాంతి కళ్యాణాన్ని కనుల పండగ గా నిర్వహించారు. అనంతరం దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలకమర్రి శ్రీనివాసచార్యులు భాష్యం రంగాచార్యులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండా శ్రీధర్ , ప్రధాన కార్యదర్శి వుప్పల సత్యనారాయణ , కోశాధికారి స్వర్ణ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.





# మౌనం వీడుతారో లేదో రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు వస్తారో ఉత్తమ్ దంపతులు తేల్చుకోవాలి

**- అధినేత ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ**

**- మునగాల మండల కేంద్రం - కోదాడ.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 28**

కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని , గత 60 రోజులుగా మాదిగ జాతి న్యాయం కోసం పోరాటం చేస్తుంటే వారు మౌనంగా ఉంటున్నారని, వారికి దమ్ముంటే కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద మౌనం వీడాలని లేకుంటే రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు రావాలని వీ౹హా వ్యవస్థాపక అధ్యక్షులు ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ గారు డిమాండ్ చేశారు.మునగాల మండల కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభను వీ౹హా ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు మండల అధ్యక్షులు కనకయ్య మాదిగ అధ్యక్షత వహించారు.
ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ " కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణం.అందుకు తగిన సాక్ష్యాలు మా దగ్గర ఉన్నాయని అన్ని విధాలుగా నిరూపిస్తామని అన్నారు. ఈ వాదనతో గత 60 రోజులుగా పోరాటం చేస్తున్నా కనీసం పోలీసుల నుండి ఏ సమాధానం లేదని అన్నారు. రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని, చట్టవిరుద్ధంగా తీవ్రంగా చిత్రహింసలు పెట్టారని ఆ కారణంగానే ఆరోగ్యం పూర్తిగా క్షీణించి చనిపోయాడని అన్నారు.అందువల్ల రాజేష్ మృతికి ప్రధాన కారకులు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం అని అన్నారు.అందుకే వాళ్ళను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తున్నామని అన్నారు.అయితే కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగంను సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు ప్రధాన కారకుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని అన్నారు.సురేష్ రెడ్డిని కాపాడుతున్నది మంత్రివర్యులు ఉత్తమ్ దంపతులే అని అన్నారు.గత ఎన్నికల్లో 70% మాదిగలు ఉత్తమ్ దంపతులకు ఓట్లు వేసి వారి గెలుపుకు సహకరించారని అన్నారు.కానీ మాదిగ బిడ్డను పోలీసులు చంపితే , చంపిన పోలిసులను కాపాడుతూ ఉత్తమ్ దంపతులు మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికి ఉత్తమ్ దంపతులు ఈ లాకప్ డెత్ మీద నోరు విప్పడం లేదని అన్నారు.వారికి దమ్ముంటే మౌనం అయినా వీడాలి లేదా రాజీనామా చేసి అయినా మళ్ళీ ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.ఇది లాకప్ డెత్ కాకుంటే కాదని పోలిసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని, ఒకవేళ లాకప్ డెత్ అని భావిస్తూ అందుకు కారకులైన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని అన్నారు. కానీ నేటికీ పోలీసు శాఖ నుండి ఏ సమాధానం లేదని అన్నారు. రాష్ట్ర డీజీపీ గారికి చిత్తశుద్ధి ఉంటే రాజేష్ లాకప్ డెత్ మీద ' సిట్ ' ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ చేత లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ సంస్థ ద్వారా విచారణ





జరిపిన కర్ల రాజేష్ ను పోలీసుల చిత్రహింసల వల్ల చనిపోయాడని నిరూపిస్తామని అన్నారు.ఇప్పటి వరకు దేశంలో జరిగిన ఏ లాకప్ డెత్ కేసులో కూడా పోలీసులకు శిక్షలు పడేలేదని , పోలీసులు తమ శక్తితో అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసి సాక్ష్యాలను కనుమరుగు చేస్తారని రంగనాథ్ మిశ్రా కమిషన్ స్పష్టంగా చెప్పిందని అందుకు అనుగుణంగానే కర్ల రాకేష్ లాకప్ డెత్ కేసులో కూడా సాక్ష్యాలు కనుమరుగు చేయడానికి అన్ని ప్రయత్నాలు పోలీసులు చేస్తున్నారని అన్నారు. అయినా ప్రతి రోజు వీ౹హా సాక్ష్యాలు వెలికి తీస్తుందని అన్నారు.కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదని అన్నారు.ఫిబ్రవరి 5 న ఛలో సూర్యాపేట పిలుపునిస్తున్నమని , మాదిగ మరియు ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ మండలసీనియర్ నాయకులు వా. శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మొహమ్మద్ రైస్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ నాలుగో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహమ్మద్ రైస్ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు .తన వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో మరొకసారి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 96 మంది లబ్దిదారులు.. రూ.36.77 లక్షల చెక్కులు పంపిణీ..

**నీలగిరి వార్త వేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ప్రతీ పేద వాడికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని అన్నారు. అనేక నుంది నిరుపేదలకు వైద్యం కోసం ఖర్చు చేస్తుందని అన్నారు. మండలం లోనుండి లబ్దిదారులకు రూ.36.77 లక్షల చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, భద్రయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, నల్లాని మల్లిఖార్జున్, జెర్రిపోతుల అంజినీ, నంబూరి రామారావు, ఖైరు లక్ష్మినారాయణ, బచ్చలకూరి నాగరాజు, పసుపులేటి శ్రీలత, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, ఆయా పంచాయతీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.




# మేడారం జాతర సేవల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవాభావం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతరలో సేవలు అందించేందుకు బుధవారం మేడారం చేరుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఈనెల 31వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతర ప్రాంగణంలో భక్తులకు అవసరమైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. మేడారానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మార్గదర్శనం, శుభ్రత, భద్రతా చర్యలు, అవగాహన కార్యక్రమాల్లో ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు చురుగ్గా పాల్గొంటారని పేర్కొన్నారు. జాతరలో సేవలందిస్తున్న విద్యార్థులతో పాటు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందర్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీలత కూడా పర్యవేక్షణ చేస్తూ మార్గనిర్దేశం చేస్తున్నారని ఆమె తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మేడారం జాతర సేవల్లో పాల్గొనడం అభినందనీయమని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రశంసించారు.






# మేడారం జంపన్న వాగులో యువకుని గల్లంతు అయిన యువకుడు మృతి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారం జంపన్నవాగులో స్నానం కోసం దిగిన ఓ భక్తుడు నీటి ప్రవాహంలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన జాతరలో పాల్గొన్న భక్తుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ (45) అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అమ్మవార్ల దర్శనానికి మేడారం వచ్చాడు. జంపన్నవాగులో పుణ్యస్నానం ఆచరించేందుకు వాగులోకి దిగిన సమయంలో నీటిలో గల్లంతయ్యాడు. కళ్లముందే జరిగిన ఘటనతో కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల భక్తులు షాక్కు గురయ్యారు.



# పనులు శర వేగంగా పూర్తి చేయాలి

- మెరుగైన వైద్య సేవలు అందించండి....
- జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ...

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో హాస్పిటల్ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు. మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం. చెరువుమాధారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం తనీఖీ చేశారు. తొలుత రికార్డులను పరిశీలించారు. హాస్పిటల్స్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. రూ.15 లక్షలతో పూర్తి చేసిన పనులను ఆమె పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ' ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు, గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ని కలియ తిరిగారు, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని సీనియర్ రెసిడెంట్స్ వైద్యుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో విద్యుత్ సమస్య ను తీర్చేందుకు ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. చెరువుమాధారం హస్పిటల్ లో నిర్మిస్తున్న షెడ్ పనులను ఫిబ్రవరి రెండో వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్, కె. రాజశేఖర్ గౌడ్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, శ్రావణ్కుమార్, సర్పంచ్ లు వెంకటలక్ష్మి, అమరగాని ఎల్లయ్య, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్,




యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు....

**ఫిర్యాదుల వెల్లువ...**

పట్టణంలో వీధి కుక్కల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని నివారించాలని మాలమహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాషం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి దర్గాగా నిర్మాణాలు చేస్తున్నారని ఆఫ్ పార్టీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. రహదారుల ను ఆక్రమించి వ్యాపారులు ప్రత్యేక దుకాణాల ను ఏర్పాటు చేసి అద్దెలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు.

# ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- వరంగల్ ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికవర్గం మరో సమ్మె చేయాలని దేశంలో ఉన్నటువంటి అన్ని కార్మిక వర్గ సంఘాలు పిలుపునిచ్చాయి... ఈ సందర్భంగా ఈరోజు వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశం శివనగర్ తమ్మన్న భవన్లో జరిగింది. ఈ సమావేశముకు ముఖ్యంగా మోడీ ప్రభుత్వం, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు కేంద్రంలో తనకున్న బలంతో పార్లమెంటులో నాలుగు లేబర్ కోడ్లను ఆమోదించి గత ఆరు సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను తొలగించద్దని రకరకాలుగా దేశ కార్మిక వర్గం, మోడీ ప్రభుత్వానికి నిరసనలు చేస్తూ, సమ్మెలు చేయడం జరిగింది. అయినా గాని కార్మిక వర్గాన్ని పట్టించుకోకుండా తన యొక్క మొండి విధానాన్ని అమలు చేసేందుకు నాలుగు లేబర్ కోట్లను ముందుకు తీసుకువచ్చి భారతదేశ కార్మిక వర్గాన్ని మరోసారి వంచించేందుకు పెట్టుబడిదారి వర్గాన్ని ప్రోత్సహిస్తూ వారి అడుగుజాడల్లో నడుస్తున్నటువంటి మోడీ విధానాన్ని ఎండగట్టేందుకు కార్మిక వర్గం మరో పోరాటానికి ముందుకు రావాలి. కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలోనే యూపీలో ప్రభుత్వ పరిపాలన చేస్తున్న సమయంలో కార్మిక ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మరి మాట్లాడినటువంటి బిజెపి ప్రభుత్వం, ఇయాల మొండిగా వారి యొక్క విధానాన్ని అమలు చేస్తూన్నది. ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేటీకరిస్తూ మొత్తం భారతదేశాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు ఈరోజు కంకణం కట్టుకున్నది. ఈ రకంగా కార్మిక వర్గంపై, రైతంగంపై మోడీ ప్రభుత్వ విధానాలు దుర్మార్గంగా ముందుకు వస్తూన్నాయి. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ అన్ని వర్గాల కార్మికవర్గం, రైతాంగం, సామాన్య ప్రజలందరు కూడా కలిసికట్టుగా వారి హక్కులను అమలు చేసుకునేందుకు ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సమావేశం తీర్మానించింది.




ఫిబ్రవరి 6వ తేదీన వరంగల్లో సదస్సు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. మరి సంఘటిత, ఆసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికవర్గం అందరి మేనేజ్మెంట్లకు సమ్మె నోటీసు అందజేయాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తున్న ఐఎఫ్టియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ మాట్లాడుతూ రేపు రాబోయే రోజుల్లో మోడీ విధానాలను, నాలుగు లేబర్ కోడ్లను అమలుచేస్తే కార్మికులు 12 గంటల పనిని అమలుకు ప్రభుత్వాలు అన్నీ కూడా ఆ ప్రయత్నాన్ని ముందుకు సాగేందుకు సిద్దపడతాయి, కార్మికవర్గం ఆలోచించకపోతే భవిష్యత్ తరానికి, వెన్ను విరిచే విధంగా వారి విధానాలు ముందుకు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా చుంచు జగదీశ్వర్ ఏఐసీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించగా, ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి,అకెనపెల్లి యాదగిరి ఏఐసిసిటియు జిల్లా అధ్యక్షులు, ఎండి. యాకోబ్,లి ఏఐటియు సి జిల్లా ఉపాధ్యక్షులు మరియు వెంకటాద్రి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి దిశా నిర్దేశం

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 28:**

జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సత్తా పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూటికి సత్య నారాయణ గౌడ్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ అధ్యక్షతన ముఖ్యనేతల సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలో గతంలో మూడు (3) మున్సిపాలిటీలు ఉన్నాయని ఇప్పుడు రెండు మున్సిపాలిటీలు పెరిగి మొత్తం ఐదు(5) మున్సిపాలిటీలు అయ్యాయని ఈ ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేయాలని ఆ దిశగా ప్రజల వద్దకు మనప్రజాపాలన అందిస్తున్న ఫలాలు ఓటర్లకు వివరించాలని ముఖ్య నాయకులను కోరారు అదే విధంగా ముఖ్య నాయకులు ఈ ఐదు మున్సిపాలిటీలలో పార్టీ విజయం కొరకు పాటు పడుతూ అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,బ్లాక్ కాంగ్రెస్ అధ్య




క్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యలు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభ్యర్థుల విజయం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# వరంగల్ లోని చారిత్రక ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.
- వరంగల్ కోటలో నూతన పురావస్తు మ్యూజియం అభివృద్ధి పై సమీక్ష

**వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త**

వరంగల్ లోని చారిత్రక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ కోటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పురావస్తు మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఇతర అధికారులతో కలిసి మ్యూజియం అభివృద్ధి, వారసత్వ సంపద పరి రక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్పాయ్, సీపీవో అజిత్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు, ు=ుు (టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్) కార్యదర్శి అరవింద్ ఆర్య, తదితరులు పాల్గొని, వరంగల్ను టూరిజం హబ్గా తీర్చిదిద్దే దిశగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరంగల్ పురావస్తు మ్యూజియంను వరంగల్ కోటలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వరంగల్ కోటతో పాటు పరిసర వారసత్వ ప్రాంతాల్లో చేపట్టవలసిన మరమ్మత్తులు, అభివృద్ధి పనుల అంచనాల కోసం కుడా ఇంజనీరింగ్ విభాగం, హెరిటేజ్ శాఖలు



సంయుక్తంగా త్వరలోనే స్థల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. వరంగల్ కోట లోని మ్యూజియం అభివృద్ధి లో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ల్యాండ్ స్కేపింగ్, విద్యుత్ సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మొగిలిచర్లలోని ఏకవీర దేవాలయ పునరుద్ధరణ, శాయం పేటలోని పాంచాలరాయ ఆలయ అభివృద్ధి, వరంగల్ కోటలోని శంభుని గుడి పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వరంగల్ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇంచార్జ్ టూరిజం ఆఫీసర్ అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- ఎమ్మెల్యే నాగరాజు డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ ల పిలుపు.
- 12 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త ఈగ దామోదర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత పదేళ్లలో పాలకులు చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి మహేష్ కుమార్ గౌడ్ ల ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ దామోదర్‌కు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఆయూబ్ మాట్లాడుతూ, సీటు ఎవరికిచ్చినా అందరూ ఐక్యతతో పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.



పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేఖర్ రావు, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, సీనియర్ నాయకుడు చిటూరి అశోక్, యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, కార్పొరేటర్లు సారయ్య, అనిల్, చిట్టి, అరుణ విక్టర్‌తో పాటు వర్ధన్నపేట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులకిస్తున్న సమ్మక్క జన్మస్థానం

- అగ్రంపహాడ్ కు తరలి వస్తున్న భక్తులు నేడు గద్దె పైకి సారలమ్మ రాక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అగ్రంపహాడ్ లో వనదేవతలైన సమ్మక్క- సారలమ్మజాతరకు పెద్దఎత్తున భక్తులురెండో మేడారంగా పేరుగాంచిన హనమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క- సారలమ్మ జాతరఅగ్రంపహాడ్ లో బుధవారం సారలమ్మను గద్దెకు గుండ్లపెల్లి సాంబశివరావు ఇంటి వద్ద పూజలు నిర్వహించి డప్పుచప్పుళ్లు, మేళతాళాలు, శివసత్తుల పూనకాలు భారీపోలీసు బందోబస్తు మధ్య పసుపు, కుంకుమ గద్దెల పైకి తీసుకురావడంతో ప్రారంభమైన ఘట్టంగుండెబోయిన రాజన్నగౌడ్ ఇంటి నుంచి గటంకుండను తీసుకురానున్న పూజారులు .గోనెల రవీందర్ ఇంటి నుంచే వరాలకుండలను గద్దెల వరకు తీసుకవచ్చి వనదేవతలకు మొక్కులు .సాయంత్రం గోనెల వెంకన్న ఇంటి నుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్యసారలమ్మను గద్దెకు తీసుకురానున్న పూజారులు.





# మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 28:**

నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధ వారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.



నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జనవరి28 నీలగిరి వార్త**

ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటులో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు.తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

130 – సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లోని శ్రీ పెద్దమ్మ – పోచమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలనీ, అమ్మవారికి కృపా కటాక్షాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ రంగారావు, ఏవి. శేషాచారి, గోపాల్ రెడ్డి, బొబ్బ ప్రసాద్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి,పూర్ణ చంద్రగుప్త, శ్రీనివాస చారి, టిటికె శ్రీనివాస్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బోధనలో నాణ్యత పెరగాలి

- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
- విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష

**హైదరాబాద్,జనవరి28 నీలగిరి వార్త**

ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రోపెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ః.ఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన నార్నూర్ ఎ.ఇ. శ్రీకాంత్ డిస్మిస్

- వినీతికి పాల్పడితే కటకటాలే...బ్లాక్ లిస్టులో వివరాలు
- హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. వి. పి. గౌతం

**హైదరాబాద్,జనవరి28 నీలగిరి వార్త**

విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడి, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల అవుట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ ను ఉద్యోగంలో నుంచి తొలగించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, భవిష్యత్తులో ఎక్కడా ఉద్యోగం రాకుండా వివరాలను బ్లాక్ లిస్టులో పెడుతున్నట్లు ప్రకటించారు. శ్రీకాంత్ గత ఏడాది మే నెల నుంచి విధులను నిర్వహిస్తూ మంగళవారం నాడు నార్నూర్ లో ఇందిరమ్మ లబ్దిదారుల నుంచి లంచం డిమాండ్ చేసి, రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. బిల్లుల విడుదల నిమిత్తం ఇండ్ల ఫోటోలు అప్ లోడ్ చేయడానికి అధికారులెవరైనా నిరాకరిస్తే, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా లబ్దిదారులే స్వయంగా పోటోలను అప్ లోడ్ చేసుకోవచ్చని ఎండి సూచించారు. లబ్దిదారులు తమ మొబైల్ ఫోన్ లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో తమ ఫోన్ నెంబరుతో లబ్దిదారుగా లాగిన్ అయిన తరువాత డ్యాష్ బోర్డులో వారికి సంబంధించిన వివరాలన్నీ కనిపిస్తాయి. ఇంటికి సంబంధించి 'క్యాప్చర్ స్టేజ్ వైజ్ ఫోటో గ్రాఫ్స్' అని ఇంటి నిర్మాణపు దశలు ఉంటాయి. అందులో గ్రౌండింగ్, బేస్ మెంట్ , వాలింగ్, శ్లాబ్ లెయిడ్ , కంప్లీషన్ అని ఉంటాయి. వాటిలో ఏ దశ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందో దానిపై క్లిక్ చేసి, ఆ దశకు తగినట్లుగా నిర్దేశిరచిన వివరాలను పొందుపరుస్తూ, ఇంటి ఫోటోలను తీసి లబ్దిదారులే స్వయంగా అప్ లోడ్ చేయవచ్చు.పేదలకు శాశ్వతమైన లబ్ది చేకూర్చే బృహత్తరమైన సంక్షేమ కార్యక్రమంలో అవినీతికి పాల్పడుతూ, లంచాలను డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎండి గౌతం స్పష్టం చేశారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న వారు జైలుకు వెళ్లడమే కాకుండా, తదుపరి వారికి ఎక్కడా ఉద్యోగాలు లభించవని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సిబ్బంది అయినా, డిప్యూటేషన్ పై వచ్చిన వారైనా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అయినా ,అవినీతికి పాల్బడితే కేసులు ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. ఈ అంశంలో ప్రజలకు ఏమైనా ఫిర్యాదులుంటే 1800 599 5991 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని కోరారు.

# అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు

- ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల మృతి

**హైదరాబాద్,జనవరి28 నీలగిరి వార్త**

హైదరాబాద్ శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యారు. ఆ ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థుల కారు అత్యంత వేగంతో ప్రయాణిస్తోందని, డ్రైవర్ స్పీడ్‌ను కంట్రోల్ చేయలేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలిపారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. వీరంతా ఒకే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా, లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. విద్యార్థుల మృతితో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాహనదారులు, ముఖ్యంగా యువత సరైన జాగ్రత్తలు పాటించాలని మేడిపల్లి పోలీసులు సూచించారు. నగర శివార్లలో రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగం పెంచి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని.. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని సూచించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లత

- గత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమి

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.



# మున్సిపల్ ఎన్నికలలో ప్రారంభమైన నామినేషన్ల పర్వం

- 16 మంది అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

- కాంగ్రెస్ నుండి 8, బిఆర్ఎస్ నుండి 5 బిజెపి 3 అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధ వారం 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు వేములవాడ మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామి నేషన్ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తరపున 8 మంది నామినేషన్లు దాఖలు చేయగా బిజెపి పార్టీ నుండి ముగ్గురు బీఆర్ఎస్ ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుండి మూడవ వార్డు లో గుడిసె సంతోష, పదవ వార్డ్ నుండి సిరిగిరి సంగీత, 12వ వార్డు నుండి రామతీర్థపూ కృష్ణవేణి, 18వ వార్డు నుండి కొండా శేఖర్, 19వ వార్డు నుండి తాళ్లపల్లి సజీనా , 21 వ వార్డు నుండి కోయల్ కార్ మస్తాన్, 24వ వార్డ్ నుండి అన్నారపు శ్రీనివాస్, 26వ వార్డు నుండి ముప్పిడి లహరిక నామినేషన్లు దాఖలు చేశారు.

బిఆర్ఎస్ పార్టీ నుండి రెండవ వార్డ్ లో ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి, నాలుగో వార్డ్ నుండి మారం కుమార్, 16వ వార్డు నుండి కొండా కనకయ్య, 18వ వార్డు నుండి కొండ నరసయ్య, 19వ వార్డు నుండి జంగిటి శ్రీనిధి నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి పార్టీ నుండి మూడో వార్డులో చిట్యాల లక్ష్మి, 8 వ వార్డు నుండి మైలారం శ్రీనివాస్, 20వ వార్డు నుండి కుమ్మరి శంకర్ నామినేషన్లు దాఖలు చేశారు.



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026
PROFORMA-I
Report on filling of Nominations for Ward Members
(To be generated through Te-poll and sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of nominations)
(i.e., from 28.01.2026 to 30.01.2026)

Date:. 28. 01.2026

Name of the District: Rajanna Sircilla
No. of ULBs: Vemulawada Municipality
Total No. of Wards: 28

| Sl. No. | Name of the ULB | No of Wards | No. of Nominations filed: No. of Candidates | No. of Nominations filed: No. of Nominations filed | AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | Total Nominations filed (As on date) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 1 | VEMULAWADA | 28 | 16 | 16 | 0 | 0 | 3 | 0 | 8 | 0 | 5 | 0 | 0 | 0 | 0 | 16 |

Asst. Dist. Election Authority & Commissioner
Vemulawada Municipality

# కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారికి ఫిబ్రవరి 12వ తేదీన 2026 రోజు దేశవ్యాప్త సమ్మె నోటీసు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఐటీయూసీ. అనుబంధ సంఘం కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి. కె. శ్రీకాంత్ కి ఫిబ్రవరి 12వ తేదీన 2026 రోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సివిల్ సప్లై అధికారి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.బాలరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12. దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు ఇతర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని 55 సంవత్సరాల నుండి ప్రతీ కార్మికునికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తయారుచేసిన కేంద్ర ప్రభుత్వానికి అన్ని రంగాలను ప్రైవేటీపరం చేస్తున్న బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే రవాణా సింగరేణి అనేక రంగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి సిద్ధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల పనిగంటలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారన్నారు అదే విధంగా కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై జిల్ల పాలన అధికారి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. జిల్లా కార్యదర్శి పి.బాల



రాజ్. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎల్. దశరథ్ . సివిల్ సప్లైస్ హమాలి యూని యన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. కె. బాజీ జిల్లా కోశాధికారి. యు. మైపాల్. కె. సాయిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాసాల ఆనందంకు ఘన నివాళి అర్పించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన వాసాల శ్రీనివాస్ తండ్రి వాసాల ఆనందం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం వారి కుమారులు వాసల రాజు శ్రీనివాస్, మధులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై వాసాల ఆనందం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. వారి వెంట వార్డు సంబంధిత నాయకులు, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన 13 వార్డు కొనాయపల్లి కి చెందిన మూడపల్లి నాగరాజు,నీలవ్వ

- సుమారు 500 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిక

- భారీగా తరలివచ్చిన 13 వార్డు కొనాయపల్లి ప్రజలు

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ భారీ చేరికలు కొనసాగుతున్నాయి. వేములవాడ మున్సిపల్ 13వ వార్డు కొనాయపల్లికి చెందిన మూడపల్లి నాగరాజు, నీలవ్వతో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు, ప్రజలు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొనాయ పల్లి నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరిన వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం వేము లవాడ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారుడపార్టీలో చేరిన మూడపల్లి నాగరాజు, నీలవ్వ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. వేములవాడ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.



# ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం అద్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్ ఎన్నిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన ఎస్సీ.ఎస్టి ఉపాధ్యాయ సంఘ నిర్మాణ కార్యక్రమం జరిగినది ఇందులో రుద్రంగి మండల ఎస్సీ ఎస్టీ సంఘం ఎన్నికల్లో దర్మపురి శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల రుద్రంగి ప్రధానోపాధ్యాయులు సంఘ అద్యక్షులుగా మరియు మామిడి తిరుపతి హనుమాన్ తండా ఉపాధ్యాయులు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగినది అదేవిధంగా జిల్లా మహిళా ఉపాద్యక్షులుగా పిట్టల పూర్ణిమ చెదల వరకళ లను ఎన్నుకోవడం జరిగినదని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కటుకూరి ముఖేష్ అన్నారు అదేవిదంగా నూతన అద్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిఏ ఇస్తూ పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని 317 జివో వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తూ వారి స్వంత జిల్లాలకు పంపాలని పెండింగ్ లో ఉన్న ఆర్థిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మొదలైన మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ

- కోలాహలంగా మారిన మున్సిపల్ కార్యాలయం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో బుధవారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. నామినేషన్ కోసం కౌన్సిలర్ అభ్యర్థుల రాకతో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం కోలాహలంగా మారింది.నామినేషన్ వేసే అభ్యర్థుల కోసం కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. అక్కడ అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియకు సంబంధించి వివరాలు అందజేస్తున్నారు. పట్టణంలో 49 వార్డుల్లో మూడు వార్డులకు ఒక రిటర్నింగ్ అధికారిని ఏర్పాటు చేశారు. 49 వార్డులకు 17 మంది రిటర్నింగ్, 17 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించారు. వార్డుల వారిగా నామినేషన్ స్వీకరణకు గదులను కేటాయించారు.నోడ్యూ సర్టిఫికెట్ల కోసం..అభ్యర్థులకు కావాల్సిన నో డ్యూ సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులకు కావాల్సిన నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వడానికి సమయం పడుతుండటంతో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా నో డ్యూ సర్టిఫికెట్ల జారీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. నామినేషన్ స్వీకరణ సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల సెంటర్ల వద్ద నిషేధాజ్ఞలు ఉన్నందున ఎక్కువమంది గుమిగూడకుండా ఉండే విధంగా పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారు.



# గద్దెకు చేరిన సారక్క

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని ఆర్.కె వన్ సమీపంలో జరుగుతున్న సమ్మక్క సారక్క జాతరలో బుధవారం సాయంత్రం సారలమ్మ గద్దె వద్ద కొలువుదీరారు. సింగరేణి సంస్థ అధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఘనంగా జరుగుతున్న సమ్మక్క సారక్క జాతర కోసం సింగరేణి అధ్వర్యంలో జిఎం రాధాకృష్ణ పర్యవేక్షణలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం అంగడి బజార్ ప్రాంతానికి చెందిన దూలం కనకయ్య గౌడ్ గృహం నుండి సారలమ్మ దేవతను ప్రత్యేక పూజలతో గద్దెకు చేర్చారు. జిఎం రాధాకృష్ణ శ్రీ వాణి దంపతులు, ఎసిపి రవి కుమార్, సిఐ రమేష్, ఎస్సైలు నరేష్, శ్రీనివాస్ రావు, యూనియన్ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, అక్బర్ అలీ, సి.వి రమణ, కాంగ్రెస్ నాయకులు, ఉపేందర్ గౌడ్ సోతుకు సుదర్శన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ శ్రీ వాణి దంపతులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించడం అదృష్టం అని అన్నారు. అమ్మల ఆశీస్సులు చల్లనిదీవెనలతో



# పాలు రెవిన్యూ అంశాలపై మార్కాపురంలో విస్తృత శిక్షణా కార్యక్రమం

## - అర్హులైన రైతుల పేర్లు తప్పుల్లేకుండా నమోదు చేయాలి జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు హెచ్చరిక

నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా

మార్కాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాలు రెవిన్యూ విషయాలపై జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెండు డివిజనల్ అధికారులు, 21 మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లకు మార్కాపురం తహసీల్దార్ కె. చిరంజీవి శిక్షణ అందించారు. ప్రజలకు రెవిన్యూ సేవలు త్వరితగతిన, పారదర్శకంగా అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అర్హత కలిగిన రైతుల పేర్లు రెవిన్యూ రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, నిర్లక్ష్యం లేదా తప్పిదాలు జరిగితే సహించేది లేదని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విధుల నిర్వహణలో మరింత నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం, కనిగిరి ఆర్‌డీఓలు, అన్ని మండలాల తహసీల్దార్లు మరియు ఇతర రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# వైసిపి పార్టీ బలోపేతనికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి - వైసీపీ మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి

మంత్రాలయం, జనవరి 28 నీలగిరి వార్త

మంత్రాలయంవైసిపి పార్టి బలోపేతనికి గ్రామ స్థాయి లో ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వైసిపి మండల ఆధ్యక్షులు జి.భీమిరెడ్డి అన్నారు. బుధవారం మంత్రాలయం మండల పరిధిలోని చెట్నేహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామ కమిటీ ల నియామకం చేపట్టారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ విజయం కైవసం చేసుకోవాలని సూచించారు.2029 లో వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మంత్రాలయం నియోజకవర్గం తరుపున ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే మంత్రి అయ్యే అవకాశం ఉందని అందరూ సమిష్టి, కృషి తో పని చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపీ అనుబంధ విభాగాల నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు,రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపురం మున్సిపాలిటీ బడ్జెట్ సాధారణ సమావేశంలో రసాభాసం

నర్సాపురం జనవరి 28

నీలగిరి వార్త

నర్సాపురం కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలు అంశాలపై తీవ్రవాదపు వాదాలు జరిగాయి బడ్జెట్ సమావేశం లో పలు అంశాలపై మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయలు (నాని) పలు అంశాలపై ధ్వజమెత్తారు స్క్రాప్ వేలం పాట ఎందుకు ఆపారని కౌన్సిలర్ సఖినేటిపల్లి సురేష్ ధ్వజంమెత్తారు మున్సి పల్ ఆదాయానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారా ఏమిటి సుమారు 30 మంది పాటలో పాల్గొనటానికి వచ్చారని ఎందుకు పాట ఆపారని నిలదీశారు కమిషనర్ అర్జెంట్ పని ఉండి బయటికి వెళ్లారని అటువంటిప్పుడు ఇన్చార్జికి ఇవ్వాల్సిన బాధ్యత కమిషనర్ కి తెలియదా అని ఆయన ఎద్దేవా చేశారు వేలం పాటలో పాల్గొన్న గుంటూరు నుంచి చిలకలూరిపేట పలు ప్రాంతాల నుండి పాటకు వచ్చారని పాట వాయిదా వేసి ఎవరికి లబ్ధి చేకూర్చాలని అనుకుంటున్నారో తెలియజేయాలని కౌన్సిలర్ సఖినేటిపల్లి సురేష్ అన్నారు కౌన్సిలర్ వన్నెం రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సాపురంలో ఎక్కడపడితే అక్కడ చెత్త ఉందని చెత్త వేయటానికి తగు మార్గాలను సమకూర్చుకోవాలని ఆయన అన్నారు అందరినీ కలుపుకొని సరియైన ఆచరణతో సమస్యపై పోరాడితే చెత్త విషయం సానుకూలంగా అవుతుందని శ్రీనివాస్ అన్నారు అంతర్వేది తిరునాళ్లకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రజలకు మంచినీరు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి కోరారు రోడ్డుపై గుంతలు పూడ్చి వల్ల సుమారు 20 లక్షలు పై పడే



అయిందని దీనికి పుష్కరాలలో రోడ్లు వేస్తారు కాబట్టి ఇప్పుడు వేస్తున్న గుంతలు పూచటం వల్ల 20 లక్షలు నష్టమే కదా అని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ అభివృద్ధి కుంటూబడిందని మున్సిపల్ అభివృద్ధి కనబడటం లేదని ఎక్కడ చూసినా పగలు లేదు రాత్రి లేదు ఎప్పుడు పడితే అప్పుడు పెద్ద పెద్ద దోమలు ప్రజలను కుడుతున్నాయని డ్రైన్లు వ్యవస్థ నిర్వీర్యం చేశారని నరసాపురం రావాలంటేనే బయట ఊరి జనం భయం భవంతులు పడుతున్నారని వై కేస్ అన్నారు ఏది ఏమైనాప్పటికీ బడ్జెట్ సమావేశం అంతంత మాత్రమే జరిగింది.

# పంటి రేవును పరిశీలించిన ఐజి అశోక్ కుమార్

నర్సాపురం జనవరి 28 నీలగిరి వార్త

నర్సాపురం పంటిరేవు ను పరిశీలించి పంటి పై పయనించి సేఫ్టీ బ్యాగులు పరిశీలించారు రాత్రులు పంటి పయనం జాగ్రత్త వహించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలక్కుండా చూడాలని ఐ జి అశోక్ కుమార్ అన్నారు పంటిదారులు పాట దారులు తో పలు సలహాలు సూచనలు ఇచ్చిన ఐజీ అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమారావు డిఎస్పి డాక్టర్ జి శ్రీ వేద అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఎస్పీ మరియుసిఐలు యాదగిరి దుర్గాప్రసాద్ మరియు పట్టణ ఎస్సైలు మరియు సిబ్బంది పాట దారులు భూపతి మంగయ్య నాయుడు అధికారి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోండి మహాప్రభు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ను వేడుకుంటున్నా రైతులు

నర్సాపురం జనవరి 28 నీలగిరి వార్త

నర్సాపురం మండలం రామన్నపాలెం ఛానల్ నుండి కొండవీటి కడప తూర్పు తాళ్లు మీదుగా పంట కాలువ లో సైఫాన్ పడిపోయినది దీనిపై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చివరకు నీరు కూడా వెళ్ళటం లేదని రైతులు వాపోతున్నారు దీనిపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ స్పందించి వెంటనే గుర్రపు డెక్కన్ తొలగించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు మా బాధను అర్థం చేసుకుని రైతు కష్టాలను తీర్చాలని కోరుకుంటున్నారు శివ ఆఖరి దాకా నీరు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.



# పాస్ పుస్తకాలు పంపిణీ వేగవంతం చేయాలి - ఆర్డీవో మల్లిబాబు

తాళ్లరేవు, జనవరి 28 నీలగిరి వార్త

రీ సర్వే జరిగిన పంచాయతీలలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు అన్నారు. మండలంలోని పిల్లంక, సుంకరపాలెం పంచాయతీలను ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయా గ్రామ పంచాయతీలలో పాస్ పుస్తకాల పంపిణీ డేటాను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం గోవలంకలోని పుష్కర ఘాట్ ను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, ఆర్ఐ జి రామకృష్ణ, ఆయా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కషాయాల తయారీ శిక్షణ

తాళ్లరేవు, జనవరి 28 నీలగిరి వార్త

మండలంలోని పి. మల్లవరం పంచాయతీ కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా నియమించిన ఐసిఆర్పిలు, పాత ఐసిఆర్పి లకు మాష్టర్ ట్రైనీ ధనలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులుకు బుధవారం నీమాస్త్రం(కషాయాలు) తయారీలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చులతో అధిక దిగుబడులు సాదించేవిధంగా దాళ్వా పంటకు సంబందించి ఏ సమయంలో ఏవిధమైన కషాయాలు ఉపయోగించాలో అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి రైతు ధూళిపూడి వెంకటరమణ (బాబి), సతీష్, చిరంజీవి, వెంకటలక్ష్మి, ఝాన్సీ, అరుణ, రవళి, భవాని, దుర్గ, సబ్బవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అమలాపురం ఏరియా హాస్పిటల్ లో రవీంద్ర కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సిపిఎం పార్టీ బృందం



# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా

విశాఖ/రుషికొండ/మధురవాడ నీలగిరి వార్త

'విశాఖ ఉత్సవ్' లో భాగంగా రుషికొండ బీచ్ లో కయాకింగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. సింగిల్ కయాకింగ్ లో 25 మంది.. డబుల్ కయాకింగ్ లో మరో 25 మంది పోటీ పడుతున్నారు. విజేతలకు రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అధికారులు గంటాకు పరిచయం చేశారు. దేశంలో జరుగుతున్న అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలునిచ్చారు. 9 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవ్ లో భాగం కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, జిల్లా క్రీడల అధికారి జూన్ గాలియట్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టింటి నుండి అత్తవారింటికి సాగనంపిన గంటలమ్మ

నరసాపురం జనవరి 28 నీలగిరి వార్త

నర్సాపురం పొన్నపల్లి లో వెలసిన గంటాలమ్మ అమ్మవారి జాతర అత్యంత ఘనంగా నిర్వహించారు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు భగవాన్ ఆధ్వర్యంలో డప్పు డమారాలతో బుట్ట బొమ్మల వేషాలతో బ్యాండ్ మేళాలతో ముందు గుండు హోరులు తో నరసాపురం పురవీధుల్లో మారు మోగింది బుధవారం పుట్టింటి నుండి అత్తవారింటికి ఘనంగా గంటాలమ్మ అమ్మవారు నీ సాగనంపిన భక్తులు ఆలయ అభివృద్ధి కమిటీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి పెరగడం వల్ల పిచ్‌ల స్వభావం మారుతోంది

## ఇండియాలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి!

## టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్

టెస్ట్ క్రికెట్ అంటే ఒకప్పుడు ఐదు రోజుల పాటు ఓపికతో ఆడే ఆట. కానీ ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయింది. కేవలం మూడు లేదా నాలుగు రోజుల్లోనే మ్యాచ్‌లు ముగిసిపోతున్నాయి. అసలు బ్యాటర్లు తడబడటానికి బౌలర్లు రెచ్చిపోవడానికి కారణం కేవలం టెక్నిక్ లోపమేనా? లేక దీని వెనుక ఏదైనా బలమైన కారణం ఉందా? ఈ విషయంలో టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్ల వేటలో పడి అసలైన టెస్ట్ క్రికెట్ మజా ఎక్కడో మిస్ అవుతోందనే సంకేతాలను ఆయన ఇచ్చారు. డబ్ల్యూటీసీ పాయింట్ల ప్రాముఖ్యం పెరగడంతో హోమ్ టీమ్స్‌పై ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయిందని రాహుల్ ద్రవిడ్ అభిప్రాయపడ్డారు. “పాత రోజుల్లో మనం కేవలం సిరీస్ గెలిస్తే చాలు అనుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రతి టెస్ట్ మ్యాచ్ రిజల్ట్ పాయింట్ల పట్టికపై ప్రభావం చూపుతోంది” అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒత్తిడి వల్లే పిచ్ క్యూరేటర్లు ఫలితం వచ్చేలా, అంటే బౌలర్లకు ఎక్కువగా అనుకూలించేలా వికెట్లను తయారు చేస్తున్నారని ద్రవిడ్ వివరించారు. దీనివల్ల బ్యాటర్లు క్రీజులో నిలబడటం కష్టతరంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.చాలామంది కేవలం ఇండియాలోనే పిచ్‌లు బౌలర్లకు సహకరిస్తాయని భావిస్తుంటారు. కానీ ద్రవిడ్ ఈ వాదనను కొట్టిపారేశారు. డబ్ల్యూటీసీ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఫలితం ఆధారిత పిచ్‌లే కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. హోమ్ అడ్వాంటేజ్‌ను వాడుకుంటూ ప్రత్యర్థిని దెబ్బకొట్టడానికి ప్రతి దేశం బౌలర్లకు అనుకూలించే వికెట్లనే కోరుకుంటోంది. ఎవరూ కూడా మ్యాచ్ డ్రా అవ్వాలని కోరుకోవడం లేదని, ఫలితం కోసం పిచ్‌లను ఎక్స్‌ట్రీమ్ కండిషన్స్‌లోకి తీసుకెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో కూడా ఈ పాయింట్ల ఒత్తిడిని చాలాసార్లు అనుభవించానని ద్రవిడ్ గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ (2025–27) సైకిల్‌లో టీమ్ ఇండియా పరిస్థితి ఏమంత బాగోలేదు. తాజాగా అందుబాటులో ఉన్న పాయింట్ల పట్టిక ప్రకారం భారత్ 9 మ్యాచుల్లో 4 విజయాలు, 4 ఓటములతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. భారత్ విన్నింగ్ పర్సంటేజ్ కేవలం 48.15 శాతంగానే ఉంది. ఆస్ట్రేలియా 87.50 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్, సౌత్ ఆఫ్రికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. భారత్ గనుక 2027లో జరిగే ఫైనల్ చేరాలంటే రాబోయే సిరీస్‌ల్లో ప్రతి మ్యాచ్‌ను అత్యంత భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది.టీమ్ ఇండియా తన డబ్ల్యూటీసీ ప్రయాణంలో ఇప్పటివరకు మిశ్రమ ఫలితాలను అందుకుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌ను 2–2తో డ్రా చేసుకోగా, వెస్ట్ ఇండీస్‌ను 2–0తో క్లీన్ స్వీప్ చేసింది. అయితే సౌత్ ఆఫ్రికా చేతిలో సొంతగడ్డపైనే 0–2తో వైట్‌వాష్ అవ్వడం భారత్ అవకాశాలను దెబ్బతీసింది. పిచ్‌లు బౌలర్లకు ఎక్కువగా సహకరించడం వల్ల మన బ్యాటర్లు వరుసగా విఫలమవ్వడం ఇక్కడ గమనించాల్సిన విషయం. కేవలం ఫలితం కోసమే వికెట్లు తయారు చేయడం వల్ల టెస్ట్ క్రికెట్?లో ఉండే సహజమైన బ్యాటింగ్ క్లాస్ తగ్గిపోతోందని విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికను గమనిస్తే భారత్ కంటే పాకిస్థాన్ మెరుగైన స్థానంలో ఉండటం గమనార్హం. రాహుల్ ద్రవిడ్ చెప్పినట్లుగా ఫలితాల కోసం చూసే క్రమంలో బ్యాటింగ్ వైఫల్యాలు ఎదురవ్వకుండా జాగ్రత్త పడితేనే టీమ్ ఇండియా తన ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగలదు. పిచ్‌ల తయారీలో సమతుల్యత పాటిస్తూ స్వదేశంలో జరిగే మ్యాచుల్లో గరిష్ఠ పాయింట్లు సాధించడం ఇప్పుడు టీమ్ ఇండియా ముందున్న ఏకైక మార్గం. డబ్ల్యూటీసీ ఒత్తిడిని అధిగమించి భారత్ అద్భుతం సృష్టిస్తుందో లేదో వేచి చూడాలి. ?ఏదేమైనా టెస్ట్ క్రికెట్‌లో పిచ్‌ల తయారీ అనేది డబ్ల్యూటీసీ పాయింట్ల చుట్టూ తిరుగుతోంది. రాహుల్ ద్రవిడ్ చేసిన ఈ కామెంట్స్ పిచ్ క్యూరేటర్లకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఒక కొత్త ఆలోచనను ఇస్తోంది. మరి రాబోయే మ్యాచుల్లో టీమ్ ఇండియా ఎలాంటి పిచ్‌లపై ఆడుతుందో వేచి చూడాలి.

# మీరు తప్పుకుంటే మేము రెడీ..

## పాకిస్థాన్‌కు ఐర్లాండ్ అల్టిమేటం




పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతమ జట్టు ప్రపంచకప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంపై ఐర్లాండ్ క్రికెట్ బోర్డు వేసిన కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. వచ్చే టీ20 ప్రపంచకప్‌లో తమ జట్టు పాల్గొంటుందా లేదా అనే విషయంలో పాకిస్థాన్ ఇంకా దోబూచులాడుతోంది. భద్రతా కారణాలు లేదా ప్రభుత్వ అనుమతి సాకులు చూపుతూ పీసీబీ కాలయాపన చేస్తుండటంతో, ఐర్లాండ్ క్రికెట్ బోర్డు అత్యంత వ్యంగ్యంగా స్పందించింది. ఒకవేళ పాకిస్థాన్ గనుక ప్రపంచకప్ నుండి తప్పుకుంటే , ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఐర్లాండ్ ప్రకటించింది. అయితే, ఈ ప్రకటనలో వారు జోడించిన లాజిస్టికల్ కష్టాలు ఇప్పుడు అందరినీ నవ్విస్తున్నాయి. ఐర్లాండ్ తన ట్వీట్‌లో ఇలా పేర్కొంది– “పాకిస్థాన్ తమ నిర్ణయాన్ని త్వరగా చెబితే బాగుంటుంది. ఫిబ్రవరి 2న వారు తప్పుకుంటున్నట్లు ప్రకటిస్తే, మేము వెంటనే విమానం ఎక్కడానికి సిద్ధం. కానీ, ఫిబ్రవరి 7 నాటికి కొలంబో చేరుకోవాలంటే విమాన ప్రయాణ షెడ్యూల్స్ మాకు ఒక పెద్ద పీడకలలా మారతాయి. సమయానికి చేరుకోవడం మాకు చాలా ముఖ్యం.”. పాకిస్థాన్ నిర్ణయం కోసం ఎదురుచూడటం వల్ల కలిగే అసౌకర్యాన్ని ఐర్లాండ్ చాలా సున్నితంగా, హాస్యంగా ఎత్తిచూపింది. ఈ పోస్ట్‌లో అన్నింటికంటే హైలైట్ ఏమిటంటే.. “మా ఓపెనింగ్ బ్యాటర్ ఒక ఇన్సోమ్నియాక్ అంటే నిద్రలేమితో బాధపడే వ్యక్తి !” అని పేర్కొనడం. అంటే, విమాన ప్రయాణాల్లో జాప్యం జరిగితే లేదా షెడ్యూల్స్ తారుమారైతే, నిద్రలేని తమ ఓపెనర్ పరిస్థితి ఏంటని ఐర్లాండ్ చమత్కరించింది. ఈ హిలేరియస్ పోస్ట్ చూసిన నెటిజన్లు.. పాకిస్థాన్‌ను ఇంతకంటే బాగా ఎవరూ అవమానించలేరు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్ వేదికపై ఒక బోర్డు మరో బోర్డును ఇలా ఆటపట్టించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వం నుండి అనుమతి రాకపోవడంతో ఆ జట్టు మెగా టోర్నీకి రావడంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఐర్లాండ్ వేసిన ఈ కౌంటర్‌తో పీసీబీ ఆత్మరక్షణలో పడింది. ఒకవేళ పాకిస్థాన్ రాకపోతే ఐర్లాండ్‌కు లక్కీ ఛాన్స్ దక్కుతుంది, కానీ ఆ ప్రయాణ గందరగోళాన్ని వారు ఎలా తట్టుకుంటారో అన్నది ఇప్పుడు క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ట్వీట్ దెబ్బకు పాక్ బోర్డు వేగంగా స్పందిస్తుందేమో చూడాలి.




# సంజూ శాంసన్ మ్యాచ్ విన్నర్..

## మాజీ క్రికెటర్ అజింక్య రహానే

న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో మొదటి మూడు మ్యాచ్‌లు గెలిచి టీమిండియా సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయినప్పటికీ, ఒక పేరు మాత్రం ఇటీవల చర్చల్లో ఉంది. టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఈ టీ20 సిరీస్‌లో ఇప్పటివరకు పరుగులు సాధించలేదు. అందుకే అతని స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ తిరిగి జట్టులోకి రానుండటంతో, ప్లేయింగ్ ఎలెవన్ నుండి ఎవరు బయటకు వెళ్తారనే చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ విషయంపై మాజీ ఓపెనర్ అజింక్యా రహానే కూడా తన అభిప్రాయాన్ని వెల్లడించారు.న్యూజిలాండ్ తో జరుగుతున్న మూడు టీ20 మ్యాచ్‌లలో విఫలమైన తర్వాత, సాధారణంగా ఏ ఆటగాడిపైనైనా ఒత్తిడి పెరుగుతుంది. కానీ సంజూ శాంసన్ విషయంలో కథ కొంచెం డిఫరెంట్‌గా ఉంది. జట్టుతో పాటు బయటి నుంచి సైతం అతనికి మద్దతు లభిస్తోంది. మాజీ భారత కెప్టెన్ అజింక్యా రహానే వికెట్ కీపర్ బ్యాటర్ శాంసన్‌కు మద్దతు తెలిపాడు. అతడు ఫాంతో సంబంధం లేకుండా భారీ ఇన్నింగ్స్ ఆడగల ప్లేయర్ అని కితాబిచ్చాడు. కేవలం కొన్ని మ్యాచులలో ప్రదర్శన ఆధారంగా సంజూను అంచనా వేయకూడదని అన్నారు. టీ20 క్రికెట్‌లో విఫలం కావడం స్టార్ బ్యాటర్లకు సైతం సర్వసాధారం. ఇది ఆటగాడి సామర్థ్యాన్ని తగ్గించదంటూ సంజూకు రహానే సపోర్ట్ ఇచ్చాడు. అజింక్యా రహానే చెప్పేది ఏంటంటే, సంజు శాంసన్ ఒక మ్యాచ్ విన్నర్ ఆటగాడు. కనుక టీ20 ప్రపంచ కప్ వంటి పెద్ద టోర్నమెంట్‌లలో ఇలాంటి ఆటగాళ్లు అవసరం. మేనేజ్‌మెంట్ అతడిపై నమ్మకం ఉంచాలని, ఎందుకంటే ఆత్మవిశ్వాసం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అతిపెద్ద బలం అన్నారు. సంజు తనపై నమ్మకం ఉంచుకుని ఒత్తిడి లేకుండా ఆడితే, పరుగులు సాధిస్తాడని రహానే అభిప్రాయపడ్డారు. ప్లేయింగ్ లెవన్ విషయానికి వస్తే, రహానే ఎంపిక స్పష్టంగా ఉంది. తిలక్ వర్మ తిరిగి వచ్చిన తర్వాత ఇషాన్ కిషన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి రావచ్చు. శాంసన్ ఫామ్‌లోకి రావడానికి మరికొంత సమయం ఇవ్వాలని రహానే అన్నారు. ప్రారంభ ఓవర్లలో జాగ్రత్తగా ఆడిన తర్వాత సంజూ తన సహజ ఆటను ఆడగలడని రహానే అన్నారు.

# అభిషేక్ శర్మ ల్ కన్నా డేంజరస్ బ్యాటర్




అభిషేక్ శర్మపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లుటీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ క్రికెటర్ క్రిస్ గేల్ కంటే అభిషేక్ శర్మ విధ్వంసకరమైన ఆటగాడని కొనియాడాడు. గేల్ క్రీజులో సెట్ అయ్యేందుకు సమయం తీసుకునేవాడని, కానీ అభిషేక్ శర్మ ఎదుర్కొన్న తొలి బంతి నుంచే దూకుడుగా ఆడుతాడని తెలిపాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. తొలి టీ20లో కివీస్ బౌలర్లను ఊచకోత కోసిన అభిషేక శర్మ.. రెండో మ్యాచ్‌లో గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగి వారిని ఊపిరి పీల్చుకోనిచ్చాడు. మూడో టీ20లో మళ్లీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది భారత్ తరఫున ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిషేక్ శర్మ గురించి మాట్లాడిన మహమ్మద్ కైఫ్ అతన్ని ఆకాశానికెత్తాడు. ‘సాధారణంగా దూకుడుగా ఆడే ఆటగాళ్లు నిలకడగా రాణించలేరు. నేను చాలా మంది బిగ్ ప్లేయర్లను గమనించాను. క్రిస్ గేల్ ఇలాగే పెద్ద పెద్ద షాట్లు ఆడేవాడు. కానీ అతను చాలా తెలివిగా బ్యాటింగ్ చేసేవాడు. క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకునేవాడు. అందుకోసం అవసరమైతే మెయిడిన్ ఓవర్లు కూడా ఆడేవాడు. ముఖ్యంగా బెంగళూరు వంటి పిచ్‌లపై చాలా స్లోగా బ్యాటింగ్ ప్రారంభించేవాడు.ఆ తర్వాతే వేగం పెంచేవాడు. కానీ అభిషేక్ శర్మ అతనికి పూర్తి విరుద్ధం. గేల్‌లా అతను క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకోడు. వచ్చిరావడంతోనే భారీ షాట్లు ఆడుతాడు. అలా బ్యాట్‌తో భారీ షాట్లు ఆడే బ్యాటర్లలో నిలకడ ఉండదు. కానీ అభిషేక్ శర్మ మాత్రం నిలకడగా రాణిస్తున్నాడు. ప్రతీ మ్యాచ్‌లో తన సత్తా ఏంటో నిరూపించుకుంటున్నాడు. కేవలం 12, 14 బంతులే ఆడుతున్నా.. 60 నుంచి 70 పరుగులు రాబడుతున్నాడు. అదే అతన్ని మ్యాచ్ విన్నర్‌గా నిలబెడుతుంది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026లో అభిషేక్ శర్మ చెలరేగితే టీమిండియానే విజేతగా నిలుస్తుంది.’అని కైఫ్ చెప్పుకొచ్చాడు.అభిషేక్ శర్మ విధ్వంసం, టీమిండియా అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 3–0తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. నాలుగో మ్యాచ్ వైజాగ్ వేదికగా మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే ఈ మైదానంలో అభిషేక్ శర్మ సిక్సర్ల సునామీ చూసేందుకు ఫ్యాన్స్ రెడీగా ఉన్నారు.

# సెట్‌లో మమ్ముట్టికి సన్మానం

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేందప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అదూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.






# అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు.సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు. తమ్ముడు చూపించిన ప్రేమపై మెగా డాటర్ ఫుల్ ఖుష్ అయింది. ఆమె చేసిన కామెంట్స్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# సుహాస్ మరో కామెడీ మూవీ హే భగవాన్

'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ మరియు శివాని నాగరం ఈ చిత్రంతో మరోసారి జంటగా నటిస్తున్నారు. ఎలాగైనా నాన్న బిజినెస్‌ను తాను టేకప్ చేయాలని తాపత్రయ పడే పాత్రలో సుహాస్ నవ్వులు పూయిస్తున్నారు. 'ఎంతో మంది ఇళ్లలో దీపాలు వెలిగించాడండీ..' అనే డైలాగులతో పాటు శివాని నాగరం జోక్స్ ఆకట్టుకుంటున్నాయి.







# ఓంశాంతి మూవీకి కపుల్స్‌కు ఆఫర్

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా శుక్రవారం విడుదల కానుంది. గురువారం ప్రదర్శించనున్న పెయిడ్ ప్రీమియర్స్ టికెట్లపై చిత్ర బృందం.. కపుల్స్‌కు ఆఫర్ ప్రకటించింది. ఒక టికెట్ కొంటే మరొటి ఉచితంగా పొందచ్చని తెలిపింది. ప్రస్తుతానికి.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియర్స్ ప్రదర్శించనున్న థియేటర్ల జాబితాను వెల్లడించింది. ఆ వివరాలివీ..మరోవైపు, తక్కువ ధరకే తమ సినిమాని చూడొచ్చంటూ రెగ్యులర్ షో టికెట్లపై చిత్ర బృందం ఇప్పటికే ఆఫర్ ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.99? జీఎస్టీ; మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 జీఎస్టీ. అహంకారం కగిలిన భర్తకు భార్య ఎలా బుద్ధి చెప్పిందన్న కథాంశంతో దర్శకుడు ఏఆర్ సజీవ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'పెళ్లిచూపులు', 'ఈ నగరానికి ఏమైంది' తదితర చిత్రాలతో దర్శకుడిగా సత్తా చాటిన తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన తొలి సినిమా ఇది.

# బోర్డర్-3ని అనౌన్స్ చేసిన టీ సీరిస్




సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు. ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.